RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 28 గురువారం 04 - 09 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## నన్ను బయటకు పంపారు మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోండి



- తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత మీడియా సమావేశం – హరీశ్‌రావుపై తీవ్ర విమర్శలు
- హరీశ్‌రావు ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా ?అని ప్రశ్నించిన కవిత

హైదరాబాద్: ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. బీఆర్ఎస్? ప్రాథమిక సభ్యత్వానికి కూడా ఆమె రాజీనామా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆమె, భారత రాష్ట్ర సమితిలోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. "పదవులు పోతే, సస్పెండ్

- మిగతా 2 లో

## పాపం ఊరికే పోదు..

# రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

- పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.
- ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు.
- ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



మహబూబ్ నగర్: ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాపేట మండలం వేముల కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు..అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ లకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు.

- మిగతా 2 లో

## కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో తెలంగాణ మంత్రి భేటీ




- పామాయిల్ గెలలకు టన్నుకు రూ.25 వేల మద్దతు ధర డిమాండ్
- ఇందుకోసం పామాయిల్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని సూచన
- వ్యవసాయ యంత్రాలపై 12 శాతం జీఎస్టీ ఎత్తివేయాలని విజ్ఞప్తి
- పీఎండీడీకేవై పథకంలో రాష్ట్రంలోని 5 జిల్లాలను చేర్చాలని కోరిక

## కవితకు కేఏ పాల్ ఆఫర్




- బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన కవిత
- ప్రజాశాంతి పార్టీలోకి రావాలని కేఏ పాల్ ఆఫర్
- బీజేపీ పంపిన బాణం కాదని రుజువు చేసుకో అని వ్యాఖ్య

## నక్సలైట్లు ఎన్‌కౌంటర్ అవుతారో ప్రాణాలు కాపాడుకుంటారో తేల్చుకోవాలి



ఢిల్లీ :నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు నరేంద్ర మోదీ ప్రభుత్వం విశ్రమించబోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయి ప్రాణాలు నిలుపుకోవడమో లేదా భద్రతా బలగాలు చేతిలో హతమవ్వటమో తేల్చుకోవాలన్నారు. వారికి ఈ రెండే దారులు ఉన్నాయని తేల్చిచెప్పారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టును విజయవంతంగా పూర్తి చేసిన సీఆర్?పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కోబ్రా దళాలను కేంద్ర హోంమంత్రి అమిత్? షా దిల్లీలో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేసారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ సమయంలో జవాన్లు ప్రదర్శించిన ధైర్యం, పరాక్రమం నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా గుర్తుండిపోతుందని

- మిగతా 2 లో

## ఉగ్రవాదంపై

# భారత్ పోరుకు జర్మనీ మద్దతు

- ఆత్మరక్షణ హక్కు భారత్‌కు ఉందని స్పష్టీకరణ
- ఢిల్లీలో జైశంకర్, జర్మనీ మంత్రి సమావేశం
- మరింత పెరగనున్న ఇరుదేశాల రక్షణ సహకారం
- 'ఆపరేషన్ సిందూర్'ను గుర్తుచేసిన జైశంకర్



ఢిల్లీ :ఉగ్రవాద దాడుల నుంచి తమ ప్రజలను కాపాడుకునేందుకు భారత్‌కు పూర్తి ఆత్మరక్షణ హక్కు ఉందని జర్మనీ స్పష్టం చేసింది. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటంలో ఉన్న న్యాయాన్ని తాము అర్థం చేసుకున్నామని తెలిపింది.

మిగతా..2లో

## కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ..



- రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లను ప్రభుత్వం ఏర్పాటు చేయిస్తోందని మంత్రి సవిత తెలిపారు.
- అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టిందని చెప్పుకొచ్చారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీఎం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకెళ్తుంది. ఈ నేపథ్యంలో.. మరో కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. – మిగతా 2 లో

## దారి చూపిన దీపం పొట్టి శ్రీరాములు

# మంత్రి నారా లోకేశ్

- అమరజీవి త్యాగంఅజరామరం
- దారి చూపిన దీపం పొట్టి శ్రీరాములు
- ఆయన ఫాదర్ ఆఫ్ లింగ్విస్టిక్ స్టేట్స్
- అమరావతిలో ఆయన స్మృతివనం ఏర్పాటు
- రోశయ్య రాజకీయాల్లో లేని లోటు తెలుస్తుంది..
- శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్
- రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త



అమరావతి : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ఎనలేనిది అని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం,స్మృతివనం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్?మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం వల్ల ఒక్క ఆంధ్ర రాష్ట్రమే కాదు, దక్షిణాదిలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని అన్నారు. – మిగతా 2 లో

## లిక్కర్ కేసులో సిట్ సోదాలు



మద్యం కేసులో చిత్తూరు, తిరుపతి, హైదరాబాద్‌లో సిట్ బృందాల సోదాలు

వరుస తనిఖీల్లో బయటపడుతున్న డొల్ల కంపెనీల వివరాలు

అమరావతి : వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో సిట్ తనిఖీల్లో ఆసక్తికర అంశాలు బయటపడుతున్నాయి. వరుస తనిఖీల్లో డొల్ల కంపెనీల వివరాలకు పొంతన లేదు. రికార్డుల్లో కంపెనీ పేరు ఒకటి ఉండగా, భౌతికంగా మరో కార్యాలయం ఉంది. లిక్కర్ స్కాంలో నిందితుల లింకులు, చైన్ బహిర్గతమై బండారం బట్టబయలు అవుతోంది. లిక్కర్ స్కాంలో చిత్తూరు, తిరుపతి, హైదరాబాద్‌లలో

- మిగతా 2 లో

# సంపాదకీయం

## సంక్లిష్ట తరుణంలో సరైన ఎంపిక



ప్రపంచంలో అతి పెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్యపు పెద్దల సభకు అధ్యక్షత వహించడమంటే చిన్న విషయం కాదు. అందుకు అర్హతలతో పాటు యోగ్యతలూ ముఖ్యమే. చట్టసభల ఔన్నత్యాన్ని ఉద్దీపింపజేసే ఈ ప్రక్రియలో అభ్యర్థుల ఎంపిక, ఎన్నిక ఒక కీలక సందర్భం! కొన్ని విషయాల్లో నిర్ణయాలు ఎంత ప్రధానమో అందుకు సంబంధించిన సానుకూల సంకేతాలను ముందుగా ప్రజాక్షేత్రంలోకి తీసుకువెళ్ళడమూ అంతే ప్రధానం. అర్ధాంతరంగా ఖాళీ ఏర్పడటంతో ఇప్పుడు జరుగుతున్న భారత ఉపరాష్ట్రపతి పదవి- ఎన్నిక ప్రక్రియ కూడా అటువంటిదే! ప్రతిపక్ష ఇండియా కూటమి తమ అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా ఒక గొప్ప సంప్రదాయాన్ని కొనసాగించింది. ప్రజాస్వామ్య పద్ధతులు పలుచబారుతున్న సంక్లిష్ట సమయమిది. దేశ అత్యున్నత చట్టసభల్లో రాజ్యాంగం నిర్దేశించిన బాధ్యతను నిర్వహించే విపక్షాలను నిర్లక్ష్యం చేస్తున్న గడ్డురోజులివి. సరిగ్గా ఇప్పుడే జస్టిస్ సుదర్శన్‌రెడ్డి వంటి న్యాయకోవిదుడు, ప్రజాస్వామ్యవాది, రాజ్యాంగ విధేయుడి అవసరం ఉన్నత చట్టసభలకు ఎంతగానో ఉన్నది. పార్టీలకు అతీతంగా సభను నడిపే సభాపతిని ఎన్నుకునే ప్రక్రియలో పార్టీ సరిహద్దులు దాటి ఆత్మప్రబోధానుసారం ఓటు వేసైనా యోగ్యుడ్కెన అభ్యర్థిని ఎన్నుకోవాల్సిన బాధ్యత గౌరవ సభ్యులపైన ఉంది. ఉపరాష్ట్రపతిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఎన్నికైతే, ఆయనే స్వయంగా వెల్లడించినట్టుగా, రాజ్యసభ అధ్యక్ష హోదా నిర్వహణ ఆయన ఇదివరకు నిర్వహించిన న్యాయ ప్రక్రియకు కొనసాగింపు వంటిదే! ప్రజాపక్షం వహించి నిర్భీతితో ఇచ్చే తీర్పులాగా నిర్ణయాన్ని ప్రకటించడమే సభా నిర్వహణలో చుక్కాని. హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సామాజిక దృక్పథాన్ని, మానవ హక్కుల చేతనను జోడించి భారత న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠను ఇనుమడింపజేసిన ఆయన గతం ఇక్కడ పనికొస్తుంది. ఇటువంటి విషయాల్లో జస్టిస్ కృష్ణ అయ్యర్, జస్టిస్ భగవతి వంటి కోవిదుల తరగతికి చెందినవారాయాన. ప్రజాస్వామ్య పాలనా విధానంపై విశ్వాసమూ, రాజ్యాంగం పట్ల సంపూర్ణ విధేయతా, సామాజిక న్యాయం పట్ల నిస్సందేహమైన నిబద్ధతా, జనహితంలో విలక్షణమైన దార్శనికతా ఆయనలో కనిపిస్తాయి. నా స్వీయానుభవమే ఒకటి మీతో పంచుకుంటాను. 1989లో నేను తొలిసారి ఎమ్మెల్యే అయ్యాను. నా నియోజకవర్గ పరిధిలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' పేరిట, జిల్లా కలెక్టర్ అనుమతితో, మండల అధికారులను వెంట తీసుకొని గ్రామ గ్రామం తిరుగుతూ గ్రామ సభలు ఏర్పాటు చేసేవాళ్ళం. పార్టీలకు అతీతంగా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తూ, వాటిని అక్కడికక్కడే సంబంధిత అధికారుల దృష్టికి తెస్తూ ఆ సమస్యల్ని పరిష్కరించేవాళ్ళం. ఈ కార్యక్రమానికి మంచి స్పందన రావడంతో ప్రతిపక్షం ఓర్వలేక నా పైన, దీనికి అనుమతిచ్చిన జిల్లా అధికారులపైన కోర్టులో కేసు వేసింది. మేం అధికార దుర్వినియోగం చేస్తున్నామన్నది వారి అభియోగం. అప్పుడు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి న్యాయవాదిగా నా కేసు వాదించారు. ప్రజాప్రతినిధిగా ఎన్నికైన నాయకుడు పార్టీలకు అతీతంగా ప్రజాసేవకు నిలబడటం, ప్రభుత్వాధికారుల సేవల్ని అందుకు వినియోగించడం రాజ్యాంగబద్ధమనే అంశం ప్రాతిపదికగా ఆయన తన వాదనలను వినిపించారు. మేం కేసు గెలిచాం. పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలందించాలన్న విశాల ప్రజాస్వామ్య దృక్పథాన్ని ఆయన తన ఆలోచనా ధోరణిగా అలవర్చుకొని, నేటి వరకూ కొనసాగిస్తూనే ఉన్నారు. 1971లో న్యాయవాద వృత్తి చేపట్టిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి న్యాయరంగంలో వివిధ హోదాలకు ఎదిగారు. రాజ్యాంగ సంబంధపు అంశాల్లో హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో కేసులపై వాదించటంలోను, ప్రజాప్రయోజన వ్యాజ్యాల విషయంలోను ఆయనకు మంచి పేరుండేది. ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో, జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ (నల్సా) చైర్మన్‌గా సేవలందించారు. 1995లో హైకోర్టు జడ్జిగా, 2007 నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితుల్కె 2011 వరకు పని చేశారు. రాజకీయ ప్రభావాలకు న్యాయ వ్యవస్థ లోను కాకూడదన్న బలమైన నమ్మికతో సుదర్శన్‌రెడ్డి పదవీ కాలమంతా వృత్తి నిబద్ధతకు కట్టుబడే నడుచుకున్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు స్థాయిలో ఆయన వెలువరించిన పలు తీర్పులు న్యాయవాదులకు, వృత్తి నిపుణులకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. ఛత్తీస్‌గఢ్ 'సల్వాజుడుం' కేసులో సుప్రీంకోర్టు ధర్మాసనం సభ్యుడిగా ఆయన వెలువరించిన తీర్పు చరిత్రలో నిలుస్తుంది. తీవ్రవాదానికి పోటీగా గిరిజన పౌరుల చేతికి ఆయుధాలిచ్చి, రాజ్యమే దళాలను ఏర్పాటు చేయటం, హింస %-%ప్రతిహింసలో ప్రజలను భాగస్వాముల్ని చేయటం అధర్మమూ, ప్రమాదకరమేగాక రాజ్యాంగ వ్యతిరేకమని ఆయన ఈ తీర్పులో విస్పష్టంగా పేర్కొన్నారు. న్యాయహోదా ముగిసిన తర్వాత ప్రజాక్షేత్రంలో క్రియాశీలంగా ఉంటూ ప్రజాస్వామ్య ఉద్యమాలకు ప్రత్యక్ష- పరోక్ష మద్దతు ప్రకటిస్తూ వచ్చారు. సమయం, సందర్భం, పౌరుల అవసరాల్ని బట్టి గొంతు విప్పడం కూడా ఆయన్ని ప్రజాక్షేత్రంలో ప్రత్యేకమైన వ్యక్తిగా నిలిపింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఆయన ప్రత్యక్షంగా మద్దతు తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పాలన గతి తప్పుతున్నప్పుడు ఆయనేం మౌనంగా లేరు. ప్రజాభిప్రాయాన్ని తన వ్యాఖ్యలు, ప్రకటనల ద్వారా ప్రతిబింబిస్తూనే వచ్చారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే పదకొండేళ్ల పాలనలో వివిధ ప్రజాస్వామ్య వ్యవస్థలు నిర్వీర్యమవుతూ వస్తున్నాయి. కేంద్ర నేర దర్యాప్తు సంస్థ (సీబీఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టరేట్ (ఈడీ), ఆదాయ పన్ను (ఐటీ) విభాగం వంటి సంస్థల్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం దురుపయోగపరుస్తున్నారు. చివరకు భారత ఎన్నికల సంఘం వంటి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థల విశ్వసనీయతను కూడా స్వార్థంతో భంగపరుస్తున్నారు. చట్ట సభల నిర్వహణ సజావుగా లేదు. విపక్షాల గొంతు నొక్కి, ఏకపక్షంగా ప్రజావ్యతిరేక, రాజ్యాంగ ప్రతికూల బిల్లుల్ని తెచ్చి ఆమోదింపజేసుకుంటున్నారు. ఇదే తీరు నియంత్రణ లేకుండా కొనసాగితే రాజ్యాంగానికి రక్షణ లేకపోగా ప్రజాస్వామ్యమే గంపగుత్తగా ప్రమాదంలో పడే ఆస్కారం ఉంది. ఇటువంటి సంక్లిష్ట, సంక్షుభిత సమయాల్లోనే జస్టిస్ సుదర్శన్‌రెడ్డి వంటి జనహిత, ప్రజాస్వామ్య వాదుల నాయకత్వం చట్ట సభలకు వన్నె తెస్తుంది. పార్టీలకతీతంగా ఆత్మప్రబోధానుసారం నిర్ణయం తీసుకొని భారత చట్టసభల ఔన్నత్యాన్ని నిలబెట్టడానికి సభ్యులకు ఇది ఒక గొప్ప అవకాశం.

## కవితకు కేఏ పాల్ ఆఫర్

మొదటిపేజీ తరువాయి - బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కవితకు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆఫర్ ఇచ్చారు. ప్రజాశాంతి పార్టీలోకి కవితను ఆహ్వానించారు. కవితను పార్టీలోకి ఆహ్వానిస్తూ ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. "కేసీఆర్ కూతురు కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేశారు. బీసీల కోసం పోరాడుతానని కవిత చెబుతోంది. కవిత... నిజంగా నీవు బీసీల కోసం పోరాడాలంటే... ఇప్పుడు బీసీల కోసం ఉన్న ఏకైక పార్టీ ప్రజాశాంతి పార్టీ. ప్రజాశాంతి పార్టీతో చేయి కలుపు, నువ్వు బీజేపీ పంపిన బాణం కాదని రుజువు చేసుకో. బీజేపీ బ్రాహ్మణుల పార్టీ. కాంగ్రెస్ రెడ్ల పార్టీ. దొరసానివైన నిన్ను ప్రజలు నమ్మాలంటే... గద్దరన్న చేరిన పార్టీ ప్రజాశాంతి పార్టీలో చేరు. ప్రజాశాంతి పార్టీలోకి రా. జూబ్లీహిల్స్ లో పోరాడుదాం... రుజువు చేసుకుందాం... అందరి మనసులు గెలుచుకుందాం" అంటూ కవితను కేఏ పాల్ ఆహ్వానించారు.

## ఉగ్రవాదంపై భారత్ పోరుకు జర్మనీ మద్దతు




మొదటిపేజీ తరువాయి - భారత పర్యటనకు వచ్చిన జర్మనీ విదేశాంగ మంత్రి జోహాన్ వాడెఫుల్‌తో బుధవారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశం అనంతరం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈ విషయాలను మీడియాకు వెల్లడించారు. జర్మనీ మంత్రి వాడెఫుల్ స్వయంగా భారత్ ఆత్మరక్షణ హక్కు గురించి స్పష్టంగా మాట్లాడారని జైశంకర్ తెలిపారు. గత ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ఆయన గుర్తుచేశారు. ఈ ఆపరేషన్ అనంతరం జూన్‌లో జర్మనీలో పర్యటించిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి ఘనస్వాగతం లభించిందని చెప్పారు. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని జర్మనీ అర్థం చేసుకోవడాన్ని తాము ఎంతగానో గౌరవిస్తామని జైశంకర్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రతా సహకారం కూడా గణనీయంగా పెరిగిందని జైశంకర్ అన్నారు. గతేడాది జరిగిన 'తరంగ్ శక్తి' వైమానిక విన్యాసాల్లో జర్మనీ పాల్గొనడాన్ని, వారి నౌకలు గోవాకు రావడాన్ని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఇలాంటి భాగస్వామ్యాన్ని మరింత విస్తరించాలని ఇరువురం అంగీకరించినట్లు తెలిపారు. గతంలో రక్షణ రంగంలో ఎదురైన ఎగుమతి నియంత్రణ సమస్యలు ప్రస్తుతం పరిష్కారమయ్యాయని, అనుమతులు వేగంగా వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ద్వైపాక్షిక సంబంధాల్లోని పలు అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు జైశంకర్ వివరించారు. రాజకీయ, ఆర్థిక సహకారంతో పాటు పరిశోధన, భవిష్యత్ టెక్నాలజీలు, డిజిటల్, సెమీకండక్టర్లు, విద్య, ఇంధనం వంటి రంగాల్లో కలిసి పనిచేయడంపై చర్చలు జరిగాయి. భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) త్వరగా పూర్తయ్యేలా జర్మనీ చూపుతున్న చొరవను ఆయన అభినందించారు. అంతర్జాతీయంగా ఉక్రెయిన్ సంక్షోభం, పశ్చిమాసియా, ఇండో-పసిఫిక్ ప్రాంతాల్లోని పరిస్థితులపై కూడా ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు.

## నన్ను బయటకు పంపారు - మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోండి నాన్నా



మొదటిపేజీ తరువాయి - చేస్తే పోయే బంధం కాదు మాది. వ్యక్తిగత లబ్ధిపొందాలనే ఆలోచనతో పార్టీలో కొందరు ఉన్నారు. మేము ముగ్గురం కలిసి ఉండకూడదు, మా కుటుంబం బాగుండవద్దని కోరుకుంటున్నారు. మా కుటుంబం విచ్ఛిన్నమైతేనే వారికి అధికారం వస్తుంది. ఇందులో భాగంగానే నన్ను పార్టీలో నుంచి బయటకు పంపారు. మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోవాలని కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఏదైనా ముక్కుసూటిగా మాట్లాడతానని నన్ను బయటకు పంపారు. భవిష్యత్తులో ఇదే ప్రమాదం కేటీఆర్‌కు కూడా పొంచి ఉంది. బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలో భాగంగానే నన్ను బయటకు పంపారు. అని కవిత పేర్కొన్నారు. హరీశ్‌రావు ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా? : ఈ క్రమంలోనే మాజీ మంత్రి హరీశ్?రావు, మాజీ ఎంపీ సంతోశ్??ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్?ఎస్? పార్టీలో ఉన్న కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని కవిత ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసం కట్టుబడి ఉన్నట్లు చెప్పడంలో తప్పేం ఉందని ప్రశ్నించారు. కేసీఆర్? స్ఫూర్తిగానే సామాజిక తెలంగాణ గురించి మాట్లాడానని తెలిపారు. సామాజిక తెలంగాణ పేరిట పార్టీ పెడుతున్నానని ప్రచారం చేశారన్నారు. హరీశ్?రావు, సంతోశ్?లు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. సామాజిక తెలంగాణ బీఆర్?ఎస్? పార్టీకి వ్యతిరేకమా అని ప్రశ్నించారు. బీఆర్?ఎస్? పార్టీకి సామాజిక తెలంగాణ అవసరం లేదా? బంగారు తెలంగాణ కావాలని నినాదం ఇచ్చింది కేసీఆర్? కాదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. హరీశ్?రావు ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా అని ప్రశ్నించారు. "నేను రామన్న (కేటీఆర్)ను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా? నాకైతే అనుమానమే." - కవిత అవి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయి : నవంబరు 23 నుంచి 47 నియోజకవర్గాల్లో ప్రజా సమస్యలపై మాట్లాడానని కవిత తెలిపారు. బీఆర్?ఎస్? జెండా కప్పుకుని ప్రజా సమస్యలపై మాట్లాడానని అన్నారు. తాను చేసిన పనులన్నీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలా అనేది తనకు తెలియదని చెప్పారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఎలా అవుతాయనేది పార్టీ పెద్దలు ఆలోచించుకోవాలన్నారు. నాపై కుట్రలు, విష ప్రచారం జరుగుతోంది : తనపై కుట్రలు, విష ప్రచారం జరుగుతోందని, తన పార్టీ ఆఫీసులో చెప్పానని కవిత గుర్తు చేశారు. తనపై కుట్రలు జరుగుతున్నట్లు చెబితే కేటీఆర్? తనకు ఫోన్? చేయరా అని ప్రశ్నించారు. పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ తనపై కుట్రలు జరుగుతున్నట్లు చెబితే కేటీఆర్? ఒక్కమాట మాట్లాడారా అని అడిగారు. తాను మాట్లాడితేనే స్పందన రాకపోతే మహిళా కార్యకర్తలకు ఎలా స్పందన వస్తుందని నిలదీశారు. హరీశ్?రావు, సీఎం ఒకే విమానంలో వెళ్లినప్పుడు ఈ కుట్రలు జరిగాయా? : రేవంత్?రెడ్డి, హరీశ్?రావు ఒకే విమానంలో ప్రయాణించినప్పుడు కుట్రలు మొదలయ్యాయని కవిత ఆరోపించారు. తమ కుటుంబాన్ని విడగొట్టాలనే కుట్రలు మొదలయ్యాయని, సీఎం రేవంత్? రెడ్డి, హరీశ్?రావు ఒకే విమానంలో ఇద్దరూ కలిసి ప్రయాణించారా? లేదా? జవాబు ఇవ్వాలన్నారు. రేవంత్?రెడ్డిపై పోరాడుతున్నందున తమ కుటుంబంపై కుట్రలు జరుగుతాయని అన్నారు. తనపై కుట్రలు ఎప్పటి నుంచి ప్రారంభమయ్యాయో హరీశ్?రావు, రేవంత్?రెడ్డి చెప్పాలని ఆమె సూటిగా ప్రశ్నించారు.

## దారి చూపిన దీపం పొట్టి శ్రీరాములు.. మంత్రి నారా లోకేశ్



మొదటిపేజీ తరువాయి - ఆ ఆయన ఆమరణ నిరాహార దీక్ష వలన దేశ రాజకీయాల్లోనే పెను మార్పులు వచ్చాయన్నారు. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధిస్తే.. పొట్టి శ్రీరాములు తెలుగుజాతి కోసం ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. గాంధీ ఫాదర్ ఆఫ్ నేషన్ అయితే.. పొట్టి శ్రీరాములు ఫాదర్ ఆఫ్ లింగ్విస్టిక్స్ స్టేట్స్ అని పిలుస్తారని తెలిపారు. కొన్ని దీపాలు వెలుతురిని ఇస్తాయి.. మరికొన్ని దీపాలు దారిని చూపిస్తాయని లోకేష్ అన్నారు. ప్రాణత్యాగం చేసి కోట్లాది మందికి దారి చూపించిన దీపం పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. 58 రోజులపాటు ఆయన చేసిన దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహాన్ని అమరావతి రాజధానులో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దళితులను గుడిలోకి ప్రవేశించాలని పొట్టి శ్రీరాములు పోరాడారని గుర్తు చేశారు. ఎయిర్ ఇండియా విమానంలో తనిఖీలు పొట్టి శ్రీరాములు వంటి వ్యక్తి పదిమంది ఉంటే భారతదేశానికి స్వాతంత్రం ఒక్క ఏడాదిలో వస్తుందని ఆనాడు గాంధీ చెప్పారని అన్నారు. ఆయన జీవితం నుంచి చాలా నేర్చుకోవాలని పేర్కొన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఆయన పోరాడే అని తెలిపారు. పొట్టి శ్రీరాములు నుంచి పట్టుదలను నేర్చుకోవాలన్నారు. ఏదైనా సాధించాలని పట్టుదలతో తొలి అడుగు వేస్తే సమాజం మొత్తం మన వెనుక వస్తుందని అన్నారు. ఎన్ని దశాబ్దాలు అయినా ఆయనను ఈరోజు గుర్తు చేసుకుంటున్నామంటే ఆయన చేసిన త్యాగమే అని అని తెలిపారు. మాజీ సీఎం దివంగత రోశయ్యను కూడా లోకేష్ గుర్తుచేసుకున్నారు. ఆయన గవర్నర్ అయిన తర్వాత ఏడాదికి ఒకసారి అయినా మాట్లాడే వాడిని గుర్తు చేశారు. మీరు రాజకీయాల్లో లేని లోటు తెలుస్తుందని ఆయనతో తాను చెప్పానని అన్నారు. మిమ్మల్ని చూసి పెరిగినవాడిని.. మీరు ఎలా అసెంబ్లీలో పోరా డారో చూశానన్నారు. రాజశేఖర్రెడ్డికి.. చంద్రబాబు నాయుడుకి మధ్య యుద్ధం జరుగుతుంటే.. ఒక్క మాటతో దానిని చల్లబరిచే వారిని ఆయన గుర్తు చేశారు. ఇలా రాష్ట్రం కోసం పనిచేసిన వారందరినీ మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పొట్టి శ్రీరాములు స్మృతివనం కట్టడమే కాదు.. ఒక రీసెర్చ్ చైర్మన్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. పొట్టి శ్రీరాములు చరిత్రపై పరిశోధన జరగాలని లోకేశ్? ఆకాంక్షించారు.

## పాపం ఊరికే పోదు.. రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి - ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. కొడంగల్, నారాయణపేటకు ఎత్తిపోతల పథకం తెస్తే.. లో ఫిర్యాదు చేస్తున్నారుని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ భూసేకరణ కోసం వెళ్తే.. రైతులు కొడంగల్లో ఇచ్చినట్లు రూ. 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. కొడంగల్ పరిస్థితి వేరు.. నారాయణపేట పరిస్థితి వేరు అని స్పష్టం చేశారు. నారాయణ పేట వారికి కావాలంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ఇక్కడ భూసేకరణ కోసం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాలు.. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీడియా కూడా లేనిపోని వార్తలకు అపోహలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైల్ ఉత్పత్తి చేపట్టేందుకు యత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లకు స్థలాలను చూపించండని కోరారు. గతంలో మన పేదరికాన్ని చూపేందుకు పాలకులు టోనీ బ్లెయిర్‌ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మన అభివృద్ధిని.. ప్రాజెక్టులను విద్యా సంస్థలను చూపించేందుకు వివిధ దేశాల నాయకులను పిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని రేవంత్ పేర్కొన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరుకు పెడతా అని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని వివరించారు. ఒకప్పుడు జనతా పార్టీ చాలా ఫేమస్.. కాల గర్భంలో కలిసిపోయిందని గుర్తు చేశారు. ఏ పార్టీ, ఎవరు శాశ్వతం కాదుని హితవు పలికారు. పాపం ఎప్పుడూ ఊరికే పోదని నొక్కిచెప్పారు. ఈ సమావేశంలో సీఎం వెంట మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ

మొదటిపేజీ తరువాయి - ప్రభుత్వం ఇచ్చిన హామీ.. మేరకు త్వరలో.. చేనేత వస్త్రాలు ఇంటి ముందుకు రానున్నాయని మంత్రి సవిత చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైందని అన్నారు. నేతన్నల అభివృద్ధికి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ ప్రభుత్వం సదుపాయం కల్పిస్తోందని తెలిపారు. ఈ మేరకు ఆమె ఇవాళ మీడియాతో మాట్లాడారు..రాష్ట్రంలో, జాతీయ స్థాయిలో చేనేత బజార్లను ప్రభుత్వం ఏర్పాటు చేయిస్తోందని మంత్రి సవిత తెలిపారు. అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టిందని చెప్పుకొచ్చారు. వినియోగదారులకు చేనేత దుస్తులను మరింత చేరువ చేయడానికి ఆప్కో ద్వారా డోర్ డెలివరీ సదుపాయం కల్పించిందని పేర్కొన్నారు. ఈ మేరకు అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించిందని స్పష్టం చేసింది. నేటితరం అభిరుచులకు అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతగాంచిన పోచంపల్లి, ధర్మవరం, మంగళగిరి పట్టు చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులను కూడా ఆప్కో షో రూమ్‌లతో పాటు ఆన్‌లైన్‌లోనూ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని వివరించారు. యువత, మహిళ, చిన్న పిల్లలు... ఇలా వర్గాల వారిని ఆకట్టుకునేలా చేనేత రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉంచిందని వెల్లడించారు. రోజు రోజుకూ చేనేత వస్త్రాల వినియోగం పెరుగుతుందని అన్నారు. నేతన్నలకు 365 రోజుల ఉపాధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు.

## లిక్కర్ కేసులో సిట్ సోదాలు బయటపడుతున్న ఆసక్తికర విషయాలు

మొదటిపేజీ తరువాయి - సిట్ బృందాల సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కంపెనీల్లో సిట్ సోదాలు చేస్తోంది. చిత్తూరులోని చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి చెందిన ఇన్ఫ్రా కంపెనీలో తనిఖీలు చేపట్టారు. చిత్తూరులోని బీవీరెడ్డి కాలనీ, నలందా నగర్, నిఖిలానంద అపార్ట్?మెంట్?లోని కార్యాలయంలో సిట్ తనిఖీలు చేస్తోంది. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రశాంతి హిల్స్?లో ఫ్లాట్ నెంబర్ 35లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి చెందిన కంపెనీలోను తనిఖీలు చేపట్టారు. చిత్తూరు సీఎంఆర్ కంపెనీ వద్దకు తనిఖీలకు వెళితే అక్కడ వెల్ టాస్క్ ఫుడ్ అండ్ బేవరేజెస్ పేరుతో బోర్డు ఉంది. వెల్ టాస్క్ ఫుడ్ అండ్ బేవరేజెస్ కంపెనీ వైఎస్సార్సీపీ నేత విజయానంద్ రెడ్డి సంస్థగా గుర్తించారు. డైరెక్టర్లుగా సజ్జల భార్గవ్ రెడ్డి, ప్రద్యుమ్న: ఇదే కార్యాలయంలో జరిపిన తనిఖీల్లో మోహిత్ రెడ్డి కంపెనీ వివరాలు, విజయానంద్ రెడ్డి కంపెనీ వివరాలు బయటపడ్డాయి. హైదరాబాద్?లో ప్రశాంతి హిల్స్?తో భీం స్పేస్ కార్యాలయానికి వెళితే అక్కడ ఇషా ఇన్ఫ్రా పేరుతో బోర్డు ఉంది. ఇషా ఇన్ఫ్రా కంపెనీలో డైరెక్టర్లుగా సజ్జల భార్గవ్ రెడ్డి, ప్రద్యుమ్న ఉన్నారు. ఎన్నికల సమయంలో రూ.8 కోట్లు పట్టుబడగా అవి తనవే అని ప్రద్యుమ్న క్లెయిమ్ చేసుకున్నారు. 2024లో వైఎస్సార్సీపీ తరపున విజయానందరెడ్డి పోటీచేసి ఓడిపోయారు. విజయానందరెడ్డిని 2 రోజుల క్రితం విజయవాడ సిట్ కార్యాలయానికి పిలిచి విచారించిన సిట్ ఆయన ఇంటి అడ్రస్సుతో సీబీఆర్ ఇన్‌ఫ్రా కంపెనీ ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. విజయానందరెడ్డి ఇంటి అడ్రస్సులో సీబీఆర్ ఇన్‌ఫ్రా ఉండటంపై సిట్ విచారణ చేస్తోంది.

## కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో తెలంగాణ మంత్రి భేటీ



మొదటిపేజీ తరువాయి - హైదరాబాద్: తెలంగాణ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచుతోంది. ఇందులో భాగంగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా, రాష్ట్రంలో ఆయిల్ పామ్ రైతులను ఆదుకునేందుకు టన్ను గెలలకు కనీస మద్దతు ధర రూ. 25,000గా ప్రకటించాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని ప్రస్తుత స్థాయి నుంచి 44 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని ఆయన కేంద్ర మంత్రికి వివరించారు. ఈ చర్య వల్ల దేశీయ రైతులకు గిట్టుబాటు ధర లభించి, ఆర్థికంగా నిలదొక్కుకుంటారని తెలిపారు. అదేవిధంగా, వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులను తగ్గించేందుకు రైతులు ఉపయోగించే యంత్ర పరికరాలు, సూక్ష్మ సేద్యం పరికరాలపై విధిస్తున్న 12 శాతం జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని తుమ్మల కోరారు. జీఎస్టీ మినహాయింపు ఇస్తే చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ఊరట కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. వీటితో పాటు, పీఎండీడీకేవై పథకంలో తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలైన నారాయణపేట, ములుగు, ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను చేర్చాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ జిల్లాలను పథకంలో చేర్చడం ద్వారా అక్కడి వ్యవసాయ రంగ అభివృద్ధికి మరింత చేయూత లభిస్తుందని తెలిపారు.

## నక్సలైట్లు ఎన్‌కౌంటర్ అవుతారో లేదా ప్రాణాలు కాపాడుకుంటారో తేల్చుకోవాలి




మొదటిపేజీ తరువాయి - అమిత్ షా కొనియాడారు. వేడి, ప్రత్యేక భౌగోళిక పరిస్థితులు, మందుపాతరల ప్రమాదాలను లెక్కచే యకుండా కర్రెగుట్టలో భద్రతా బలగాలు మావోయిస్టుల బేస్ క్యాంపును విజయవంతంగా ధ్వంసం చేశాయిని ప్రశంసించారు. వెనుకబడిన ప్రాంతా లలో పాఠశాలలు, ఆస్పత్రుల నిర్మాణా లను అడ్డుకొని మావోయిస్టులు గిరిజనులకు తీవ్ర నష్టం కలిగించారని అమిత్ షా మండిపడ్డారు. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ల ద్వారా 6.5 కోట్ల మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపామని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సల్స్‌ను నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నామని అమిత్ షా పునరుద్ఘాటించారు. నక్సల్స్ ఏరివేత కోసం ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టును చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో మావోయిస్టు అగ్రనాయకులు సహా అనేక మంది హతమయ్యారు. భద్రతా దళాలు మొత్తం 31మంది నక్సలైట్లను హతమార్చినట్లు అధికారులు తెలిపారు. దాదాపు 21 రోజులు పాటు జరిగిన భారీ ఆపరేషన్?లో దాదాపు 20,000మంది సిబ్బంది పాల్గొన్నారు. చత్తీస్?గఢ్? పోలీసులు, సీఆపీఎఫ్? సిబ్బంది ఉన్నారు. మే 11న ఆపరేషన్?ను విరమించుకున్నాం. ఈ భారీ ఆపరేషన్?లో మొత్తం 21 ఎన్?కౌంటర్లు జరిగాయి. 16మంది మహిళ కేడర్స్?తో సహా 31మంది మావోయిస్టులు మరణించారు. వారి నుంచి ఇతర ఆటోమేటిక్, సెమీ ఆటోమేటిక్ సహా 35 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బీజాపూర్, నారాయణపుర్, సుక్మా, కాంకేర్, దంతేవాడ జిల్లాల్లో 67 మంది మావోయిస్టులు ఆయుధాలు వీడారు. వారిలో 49 మందిపై 2 కోట్ల 27 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ఎదుట 25 మంది లొంగిపోగా వారికి ప్రోత్సాహకంగా 50 వేల రూపాయల చొప్పున చెక్కులు అందజేశారు. దంతేవాడలో 15 మంది, కాంకేర్‌లో 13, నారాయణపూర్‌లో ఎనిమిది మంది, సుక్మా ఎస్?పీ ఎదుట ఐదుగురు మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో కమాండర్ కమలేశ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. కాగా మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరం చేయడం వల్ల నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు అధికారులు తెలిపారు. 2024 నుంచి ఇప్పటివరకు బీజాపుర్ జిల్లాలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 185 మంది మావోయిస్టులు మరణించారని, 803 మంది అరెస్టు కాగా 431 మంది లొంగిపోయారని పేర్కొన్నారు.

# బాసర ఆలయంలో కార్మికుల శ్రమ దోపిడీ?



**బాసర:నవంబర్ 03:తెలంగాణ సేన న్యూస్:** నిర్మల్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బాసర సరస్వతి దేవస్థానంలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు, పని భారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హుడా ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్న ఈ కార్మికులకు తక్కువ వేతనం ఇస్తూ, వారితో అధిక పని చేయిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై ఆలయ అధికారులు, హుడా ఏజెన్సీని ప్రశ్నించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**పని భారం ఎక్కువ, జీతం తక్కువ**

ఆలయ ప్రాంగణం, పరిసరాలు, గోదావరి నది వద్ద ఉన్న ఘాట్‌లను శుభ్రం చేయడం, ఆలయ తోటలకు నీళ్లు పట్టడం వంటి పనులను ఈ కార్మికులు నిర్వర్తిస్తున్నారు. ఇందుకు గాను వారికి రోజుకు రూ. 280 మాత్రమే కూలీగా చెల్లిస్తున్నారని కార్మికులు వాపోతున్నారు. అయితే, ఆలయ రికార్డుల ప్రకారం, ఉద్యానవనం నిర్వహణ ఖర్చుల కింద ఆలయం ప్రతి సంవత్సరం హుడా ఏజెన్సీకి రూ. 10,80,600 చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు మొత్తాల మధ్య ఉన్న భారీ వ్యత్యాసం, పని చేసే కార్మికులకు తగిన వేతనం అందడం లేదనే ఆరోపణలకు బలం చేకూరుస్తోంది.

**కార్మికుల దుర్భర పరిస్థితి**

గత కొన్నేళ్లుగా తాము ఇదే సమస్యతో బాధపడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి వచ్చే యాత్రికుల సంఖ్య పెరిగినప్పుడు పని భారం కూడా విపరీతంగా పెరుగుతుందని, అయినా కూడా తమ వేతనాల్లో ఎటువంటి మార్పు ఉండటం లేదని వారు తెలిపారు. కనీస సౌకర్యాలు లేక, పనికి తగిన జీతం అందక పడుతున్న ఇబ్బందులపై పలువురు కార్మికులు కంటతడి పెట్టుకున్నారు. పండుగ రోజుల్లో కూడా సెలవులు లేకుండా పనిచేస్తున్నామని, కానీ తమ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం మాత్రం దక్కడం లేదని వారు నిస్సహాయత వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై అధికారులు స్పందించి తమ కష్టానికి న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం?**

ఆలయం నుండి ఏజెన్సీకి వెళ్తున్న పూర్తి మొత్తం కార్మికులకు అందడం లేదని, మధ్యలో అధికారంలో ఉన్నవారు అక్రమంగా డబ్బును దోచుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఆలయ కార్యనిర్వాహక అధికారి (%జూ%) మరియు హుడా అధికారులు స్పష్టత ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

**పరిష్కారం కోసం డిమాండ్లు**

ఈ సమస్యపై తక్షణం స్పందించి, కార్మికులకు సరైన వేతనం చెల్లించాలని, పని భారాన్ని తగ్గించాలని కార్మికులు, స్థానికులు కోరుతున్నారు. లేకపోతే ఈ సమస్యను జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరిగే వరకు పోరాడతామని హెచ్చరించారు. ఈ ఘటన ఆలయ పవిత్రతను కూడా దెబ్బతీస్తోందని, దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

## కేసీఆర్ సీబీఐ ఎంక్వయిరీకి వ్యతిరేకంగా ఆందోళన

### అరెస్ట్ అయిన ఆర్ కె



**సికింద్రాబాద్, జయజయహే** : బి ఆ ర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్ కె అరెస్టయ్యారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు, కేసీఆర్ పై జరుగుతున్న సీబీఐ విచారణను అక్రమమని అభివర్ణిస్తూ తార్నాక చౌరస్తాలో ఆర్ కె శాంతియుత ధర్నాకు దిగారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, "తెలంగాణను సాధించిన జాతిపిత కేసీఆర్‌పై అక్రమంగా సీబీఐ ఎంక్వయిరీ చేయడం అన్యాయం. తెలంగాణ ప్రజల స్వప్నాన్ని నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే" అని పేర్కొన్నారు. ధర్నాలో పాల్గొన్న ఆర్ కె ను పోలీసులు అడ్డుకొని స్టేషన్‌కు తరలించారు.

## "చంద్ర -శివ" యూత్' వినాయకుడి సన్నిధిలో కుంకుమ పూజ....





**తెలంగాణ సేన హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 03** : హుజరాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా "చంద్ర శివ యూత్" సభ్యులు ప్రతిష్టించిన గణనాథుడికి బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయకుడి సన్నిధిలో పంజాల తిరుపతి గౌడ్ నాగమణి దంపతుల ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యగారు దామెర వెంకటేశ్వర చార్యులు వేదమంత్రో చరణాలు చేయగా మహిళలు అధిక సంఖ్యలో మంగళహారాతులతో మండపానికి తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.వినాయకుని మండపమంతా భక్తుల కోలాహాలంతో ఆధ్యాత్మికతను సంతరించుకుంది.ఈ కార్యక్రమలో మహిళలు,పద్మశ్రీ,, కాంతమ్మ,సృజన, స్వప్న కాంతమ్మ, కమిటీ సభ్యులు,పంజాల చందు, పంజాల సిద్ధార్థ,గుర్రం కీర్తన,సాయి కృష్ణ, ఓదేలు,సమ్మయ్య, వెంకటయ్య , విశ్వేశ్వరరావు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## భోసి గ్రామంలో వినాయక చవితి వేడుకలకు కలెక్టర్ అభిలాష అభినవ్ కి ఆహ్వానం..



**తానూర్,సెప్టెంబర్ 03:తెలంగాణ సేనన్యూస్.** : తానూర్ :మండలం లోని భోసి గ్రామస్తులు తమ గ్రామంలోని వరసిద్ధి వినాయక చవితి ఉత్సవాలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ని,బుధవారం కలెక్టరెట్ కార్యాలయంలో భోసి గ్రామంలోని గణేష్ మండలి అధ్యక్షులు ఉత్తం బాలేరావు, విడిసి అధ్యక్షులు రోగల్ బాలాజీ, కార్యదర్శి నర్సింలు, మరియు లక్ష్మణ్ మహారాజ్ (హంగీర్గా) కలిసి కలెక్టర్ గారిని శాలువాతో సత్కరించి, తమ గ్రామానికి రావాలని కోరారు,గత 63 సంవత్సరాలుగా బోసి గ్రామస్తులందరూ కలిసి ఒకే వినాయకుడిని ప్రతిష్టించి ఉత్సవాలు జరుపుకోవడం ఈ గ్రామం యొక్క ప్రత్యేకత అని వారు తెలిపారు,జిల్లా ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ఈడీలు కూడా కలిసి వారికి అహ్వానించారు..

## భోసి గ్రామంలో వరసిద్ధి వినాయకుడికి భక్తుల నీరాజనం





**తానూర్:నవంబర్ 03:తెలంగాణ సేన న్యూస్.** : నిర్మల్ జిల్లా, తానూర్ మండలం, భోసి గ్రామంలో కొలువై ఉన్న ప్రసిద్ధ శ్రీ వరసిద్ధి (కర్ర) వినాయక స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు, మండలంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ,స్వామివారికి భక్తులు నానారకాల పిండి వంటలు సమర్పించారు, సాయంకాల హారతి కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీహర్ రావు తమ్ముడు సంజీవ రావు, గంగాధర్ గౌడ్, కృష్ణమోహన్, సంతోష్ రావు వంటి ప్రముఖులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు, భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి, ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వరంలో సన్మానించడం జరిగింది

## వరదలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ డిమాండ్



**బాసర :నవంబర్ 03:తెలంగాణ సేన న్యూస్** : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలకు పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని బీదరెల్లి, ఓని,మైలపూర్ తో పాటు గోదావరి పరివాహక ప్రాంతంలోని పంట చేనులను ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ రైతులతో కలసి పర్యటించారు. మరో నెల రోజుల్లో చేతికి వచ్చిన సోయా పంట వరదకు నీటమునగడం పై రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సైతం వరదలకు రైతు నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం అందించాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వరదలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 40 వేల రూపాయలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు ఒక్క రైతు నష్టపోకుండా క్షుణ్ణంగా సర్వే చేపట్టాలని అధికారులను సూచించారు. వీరి వెంట తహసిల్దార్ పవనచంద్ర, ఏఈఓ అజయ్, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ సతీష్వర్రావు, బిజెపి మండల అధ్యక్షుడు సాయినాథ్ పటేల్ ,మాజీ జెడ్పిటిసి రమేష్, మాజీ ఎంపీపీ సాయి బాబా, కే. ప్రతాప్ రవు,నర్సింగ్ రావు, శివాజీ,సాయినాథ్, శ్రీనివాస్ యాదవ్, నారాయణరెడ్డి, బిజెపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి దెబ్బతిన్న సోయా పంట

### ఆందోళనకు గురవుతున్న రైతులు



**ముధోల్:నవంబర్ 03:తెలంగాణ సేన న్యూస్.** : ఆరుగాలం కష్టపడి పండించిన సోయా పంటకు ఇటీవల కురిసిన భారీ వర్షాలు దెబ్బతీశాయి. మండల కేంద్రమైన ముధోల్ లోని ఎల్వత్ రోడ్డు సమీపంలో గల వాగు పరివాహక ప్రాంతాల్లోని పంట చేనులలో నీళ్లు భారీగా చేరిపోయాయి. దీంతో సోయా పంట దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్టపోయారు. పంట చేతికి వచ్చే సమయంలోనే వర్షంతో నష్టం వాటిలిందని రైతులుగా వాపోతున్నారు. ముధోల్ ఏఈఓ సందేశ్ నష్టపోయిన సోయా పంటలను పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ పరంగా ఎకరానికి 30000 చొప్పున పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## మనస్థాపానికి గురై ఒకరి ఆత్మహత్య



**ముధోల్,03సెప్టెంబర్(తెలంగాణ సేన న్యూస్)** : మండల కేంద్రంలోని కోట్ గల్లీకి చెందిన కొడగంటి రాజేశ్వర్ (3 5) అనే వ్యక్తి మనస్థాపానికి గు రై ఇంటి ఆవరణలో ఉరేసుకు ని ఆత్మహత్య చేసుకున్నట్లు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపిన వివ రాల ప్రకారం మృతుడు రాజే శ్వర్ భార్యతో గొడవ పడేవాడు. దీంతో గత మూడు నెలల నుండి భార్య గ్రామంలో వేరే కాలనీలో ఇంట్లో అద్దెకు తీసుకొని ఉంటుంది . భార్య కాపురానికి రాకపోవడంతో మనస్థాపానికి గురై ఉరేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. మృతునికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడి పర్యటనకు కరీంనగర్ బయలుదేరిన వేములవాడ నాయకులు

### మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ

### పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్



వేములవాడ, సెప్టెంబర్ 3 (తెలంగాణ సేన) : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నూతనంగా ఎన్నికైన తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల పర్యటనలో భాగంగా ఈరోజు కరీంనగర్ జిల్లాకు విచ్చేస్తున్న రాష్ట్ర రథసారథి రామచం ద్రరావు గారి పర్యటన సందర్భంగా వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు బూత్ అధ్యక్షులు తరలి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమాన్ని మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ గారు జండా ఊపి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ గారి సారథ్యంలో పార్లమెంట్ పరిధిలో అన్ని విధాల బిజెపి పుంజుకుంటుందని రానున్న స్థానిక సంస్థల్లో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరము పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు కార్ల ర్యాలీ ద్వారా తరలి వెళ్లడం జరిగింది

## ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ కే సాధ్యం - కప్ప భాస్కర్



**తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు** అయినప్పటికీ బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరంలో అధికారంలో ఉండి తెలంగాణ ప్రజలకు నూతన రేషన్ కార్డు ఇయ్యని బిఆర్ఎస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ నాయకుడు కప్ప భాస్కర్ అన్నాడు. గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నూతనంగా వచ్చిన రేషన్ కార్డ్ లబ్ధిదారులు రేషన్ సరుకులు తీసుకుంటున్న ఆనందంలో ప్రజలు ఉన్నారని కప్ప భాస్కర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి అధికారంలో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క నూతన రేషన్ కార్డు కూడా జారీ చేయలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులు వారు తీసుకుంటున్న రేషన్ సరుకులు నూతన రేషన్ కార్డు లబ్ధిదారులు కండల్లో ఆనందం చూడటమే రేవంత్ రెడ్డి లక్ష్యం అన్నారు. నూతన రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం ప్రక్రియ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు., రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలు



**ఘనంగా 8 రోజు గణపతి నవరాత్రి ఉత్సవాలు :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ గణపతి మండపంలో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు బుధవారం 8వ రోజుకు చేరుకున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు, గణపతి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అరటాకులో మహా అన్నప్రసాదం అందజేశారు, ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆదిదేవుడు గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయం వద్ద గత కొన్ని సంవత్సరాలుగా భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంతో, ప్లాస్టిక్ ప్లేట్స్ వాడకుండా స్టీల్ ప్లేట్లలో అరిటాకు ఏర్పాటుచేసి, వాటర్ కూడా స్టీల్ గ్లాసులలో అందజేస్తూ, ఆరోగ్యంపై శ్రద్ధ కల్పించే విధంగా, ఒక బృహత్తర కార్యక్రమం వినాయక కమిటీ తీసుకోవడం జరిగిందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచించారు, గణపతి నవరాత్రి ఉత్సవాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి దేవదేవతల ఆశీర్వాదం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు రాజారాం, గణపతి విగ్రహ దాత వంగ మోహన్, నాయకులు ఏదేల్లి శ్రీనివాస్,ఆదిమూలం రవి, నాగేష్,వెంకటరెడ్డి, అత్తెల్లి రవి, కొమురవెల్లి రమేష్, కమిటీ సభ్యులు,మహిళలు, చిన్నారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణేశుని ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలి

### గణనాథుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన చల్మెడ







వేములవాడ, సెప్టెంబర్ 3 (తెలంగాణ సేన) : వేములవాడ పట్టణ ప్రజలపై గణేశుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. బుధవారం పట్టణంలోని తెలంగాణ చౌక్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద వారు ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం నిర్వహించి మీడియాతో మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పట్టణంలోని ప్రతి వార్డులో నిర్వాహకులు ఎంతో భక్తి శ్రద్ధలతో గణనాథుల మండపాలు ఏర్పాటుచేసి తొమ్మిది రోజులు పూజలు నిర్వహించడంతో పాటుగా భక్తులకు అన్నదాన నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఆ గణనాథుని ఆశీస్సులు ప్రజలపై ఉండి సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాననీ తెలిపారు. ప్రతి ఒక్కరు గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. అనంతరం భగవంతరావునగర్ లోని వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, సీనియర్ నాయకులు పోలాస నరేందర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మచెట్టి విజయ్, నరాల శేఖర్, గోలీ మహేష్, సిరిగిరి చందు, మండల అధ్యక్షుడు గోస్కుల రవి, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, నీరటి మల్లేశం, వాసాల శ్రీనివాస్, గడ్డం హనుమాన్లు, ప్రసాద్ రావు, ఈర్లపల్లి రాజు, గన్నమనేని రామారావు, వెంకట్ రెడ్డి, ప్రేమ్ చారి సందీప్, ఉమర్, రఫిక్, పర్వేజ్, రాసురి రాజేశం, బత్తుల మహేందర్, అనిల్, సాయి పటేల్, సాయి గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఆవుల పృథ్వీరాజ్ ను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట తెలంగాణ సేన** : నర్సంపేట పట్టణ బీసీ సంక్షేమ సంఘం పట్టణ కార్యదర్శి ఆవుల పృథ్వీరాజ్ కు గుండెకు స్టంట్ పడడంతో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు దాసరి చంద్రశేఖర్ గౌడ్, జిల్లా బహుజన నాయకులు మారపల్లి సమ్మయ్య, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, ఓడపెల్లి రమేష్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ లు పాల్గొన్నారు.

# సంకల్ప అవగాహన కార్యక్రమాలను కట్టుదిట్టంగా నిర్వహించాలి...

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

## మహిళ అభ్యున్నతి పై సంకల్ప్ పేరిట 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహణపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 3 (తెలంగాణ సేన) : సంకల్ప అవగాహన కార్యక్రమాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో మహిళల అభ్యున్నతి పై సంకల్ప్ పేరిట 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహణ పై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సెప్టెంబర్ 2 నుంచి సెప్టెంబర్ 12 వరకు 10 రోజుల పాటు సంకల్ప్ హెచ్.ఈ.డబ్ల్యూ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను సిరిసిల్ల జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్, మహిళల సంరక్షణ కోసం ఉన్న చట్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం రూపొందించిన పథకాలు, కార్యక్రమాలు ఇందిరా మహిళా శక్తి , అందుతున్న వివిధ ఉపాధి అవకాశాలపై 500 మంది మహిళలతో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్ల కు సంపూర్ణ అవగాహన కల్పించి ఆడపిల్లలను మగ పిల్లలను సమానంగా చూడాలని ఉచితంగా ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు డిగ్రీ, నర్సింగ్, మెడికల్, అగ్రికల్చర్ కళాశాలలో ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు సంస్థల్లో జెండర్ సెన్సిటైజేషన్ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ కిషోర్ స్వస్థ క్షేత్రం సందర్శించాలని, సానిటరీ పాడ్ వినియోగం , వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం పై అవగాహన కల్పించాలని అన్నారు. పనిచేసే ప్రదేశాల్లో మహిళల సేఫ్టీ కోసం ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించాలని, షీ టీమ్స్ బృందాల గురించి చర్చించాలని అన్నారు. ప్రతి కార్యాలయంలో మహిళల వేధింపుల గురించి చర్చించేందుకు అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళలకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు లీగల్ క్లినిక్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఉన్నత చదువులు, నైపుణ్య శిక్షణ పొందుతున్న మహిళలతో సెల్ఫీ తీసుకుంటూ సామాజిక సమాజంలో మహిళ అభివృద్ధి గురించి ప్రచారం చేయాలని అన్నారు. బాలికలలో అనేమియా నిర్మూలన, మహిళలలో క్యాన్సర్ త్వరగా గుర్తింపు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పాఠశాలలు కళాశాలలో కమ్యూనిటీ ప్లేసెస్ లో అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పోస్కో యాక్ట్ గురించి అందరికీ తెలిసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం, డి.ఆర్.డి.ఓ శేషాద్రి డిఈఓ వినోద్ కుమార్ డిపిఓ షరీఫుద్దీన్ డిఎం &హెచ్ ఓ డాక్టర్ రజిత, సఖి సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## గుంజేడు ముసలమ్మ కు మొక్కలు చెల్లించుకున్న ఎంపీ బాలరాం నాయక్

### మాజీ కేంద్ర మంత్రి వర్యులు.







**కొత్తగూడ తెలంగాణ సేన. :** మండలం లోని శ్రీ గుంజేడు ముసలమ్మ దేవాలయం ను సందర్శించి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్న మాజీ కేంద్ర మంత్రి వర్యులు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ వారు మాట్లాడుతూ... గత కాంగ్రెస్ ప్రభుత్వం లో నేను కేంద్రమంత్రి గా ఉన్నప్పుడే అంతర్జాతీయ రహదారులు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న రోడ్లు కల్వర్టులు కళాశాలలు అన్ని శాఖలలో కేంద్రం నుండి ప్రత్యేక నిధులు తెచ్చిన ఘనత మనదే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రావడానికి కష్టపడింది కాంగ్రెస్ ఎంపీలు మాత్రమే మా వల్లనే తెలంగాణ వచ్చింది. అమ్మ ఇచ్చింది.. విజయవాడ ముసలమ్మ దేవాలయం కు అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు ఇస్తాను అని అన్నారు ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ తెలంగాణ చల్ల నారాయణరెడ్డి.మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య.. లావణ్య వెంకన్న .. జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు రమేష్ మార్కెట్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు

## మిడ్జిల్ వ్యాపార సంఘం ఆధ్వర్యంలో గణపతికి వీడ్కోలు





**తెలంగాణ న్యూస్ సేన :** మిడ్జిల్. మండలం లో వ్యాపార సంఘం ఆధ్వర్యంలో వినాయకుడు నిమజ్జనం ఘనంగా నిర్వహించారు అంతకుముందుకు వినాయకు లడ్డువేల కార్యక్రమం ప్రారంభించిన సంఘం సభ్యులు వినాయక లడ్డూ వేలం 1,32 వేల రూపాయలకు పలికింది ఎడ్ల మల్లేష్ తీసుకోబడ్డారు అనంతరం స్థానిక వ్యాపార సంఘ సభ్యులు ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు వంటి కార్యక్రమాన్ని సంఘం సభ్యులు ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు లో వ్యాపార సంఘం సభ్యులు మహిళ తల్లులు సభ్యులు ఊరేగింపు నిర్వహించారు అనంతరం నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో వ్యాపార సంఘం సభ్యులు మండల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# స్వర్గీయ తుమ్మేటి సమ్మిరెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలు



నివాళులర్పించిన జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు

**తెలంగాణ సేన** హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 03బీజమ్మికుంట మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధికార ప్రతినిధి తుమ్మేటి సమ్మిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని వారి నివాసంలో బుధవారం రోజున జరగగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు హాజరై స్వర్గీయ తుమ్మేటి సమ్మి రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల అంబాల రాజు మాట్లాడుతూ తుమ్మేటి సమ్మిరెడ్డి కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఎన్.ఎస్.యు.ఐ యువజన కాంగ్రెస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా సెల్ కన్వీనర్ గా ఖాదీ బోర్డు వైస్ చైర్మన్ అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రెండు సార్లు గొప్ప అవకాశం కల్పించారని కొనియాడారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి లు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి స్వర్గీయ మాజీ మంత్రి ఎం సత్యనారాయణ రావు అప్పటి పౌరసరఫరాల శాఖ ప్రస్తుత రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అప్పటి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ప్రస్తుత రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు అప్పటి ఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు ప్రస్తుతం మాజీ శాసనమండలి సభ్యులు తానిపర్తి జీవన్ రెడ్డి లతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న పెద్దల సహకారంతో కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి పూర్వ కమలాపూర్ నియోజకవర్గంలో పాటు ప్రస్తుత హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ లను అభివృద్ధి చేసి ఈ ప్రాంత రైతు సోదరులకు గుండెల్లో చిరస్థాయిలో తుమ్మేటి సమ్మిరెడ్డి నిలిచిపోయారని కొనియాడారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎగ్గేటి సదానందం మడిపల్లి ఇందిరమ్మ కమిటి చైర్మన్ మ్యాకమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# మద్యం టెండర్లో గౌడులకు 25 శాతం వాటా ఇవ్వాలి

## మోకుదెబ్బ రమేష్ గౌడ్



**నర్సంపేట తెలంగాణ సేన ::** కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు 25 శాతం వాటా ఇవ్వాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ డిమాండ్ చేశారు.పట్టణంలో బుదవారం మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గౌడ కులస్తులకు మద్యం దుఖాణాలలో 15 శాతంకెటాయించడం జరిగిందన్నారు. కామారెడ్డి లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గౌడ కులస్తులకు మద్యం దుఃఖణాల కేటాయింపులో 25 శాతం ఇస్తామని

వాగ్దానం చేసిందన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ లో గౌడ్స్ కు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. కామారెడ్డి లో కాంగ్రెస్ ఇచ్చిన ప్రకారంగా 25 శాతం వాటా డిక్లరేషన్ విస్మరించడం సరికాదన్నారు.మద్యం టెండర్లలో 3 లక్షలు కాకుండా 2 లక్షలు కుదించాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలన్నారు. రెండేళ్లుగా తాటి చెట్ల పైనుంచి పడి చనిపోయిన, గాయపడిన 7 వందల మంది గీత కార్మికులకు పెండింగ్ లో 7 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని, జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని, 50 సంహాత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి పింఛన్ మంజూరు చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

మోకుదెబ్బ జిల్లా ప్రచార కార్యదర్శి గా శ్యామ్ సుందర్ గౌడ్

దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొమ్మగాని శ్యామ్ సుందర్ గౌడ్ ను మోకుదెబ్బ హన్మకొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. గత రెండేళ్లుగా శ్యామ్ కుమార్ గౌడ్ గౌడ కులస్తులకు చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించిన ట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్,జిల్లా కార్యదర్శి బోడిగే మల్లేశంగౌడ్, మేరుగు మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరుపు రంగు ముల్లంగిని మీరు ఎప్పుడైనా తిన్నారా..? దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?

మనకు లభించే అన్ని రకాల కూరగాయల్లోనూ వివిధ వెరైటీలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. అందులో భాగంగానే ముల్లంగిలోనూ పలు రకాలు ఉంటాయి. మనకు ఎక్కువగా తెలుపు, ఎరుపు రంగులో ఉండే ముల్లంగి లభిస్తుంది. సాధారణంగా చాలా మంది తెలుపు రంగు ముల్లంగినే తింటారు. కానీ ఎరుపు రంగు ముల్లంగి వల్ల కూడా మనకు అనేక లాభాలు కలుగుతాయి. ఈ ముల్లంగిలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఎరుపు రంగు ముల్లంగిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందుకనే అవి ఎరుపు రంగులో ఉంటాయి. కనుక ఈ ముల్లంగిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఎరుపు రంగు ముల్లంగిలో ఆంథోసయనిన్స్ అధికంగా ఉంటాయి. కనుకనే అవి ఆ రంగులో మనకు దర్శనమిస్తాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి రక్షిస్తాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

ఎరుపు రంగు ముల్లంగిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని దూరం చేస్తాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఎరుపు రంగు ముల్లంగిలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. విటమిన్ సి వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. ఫలితంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే విటమిన్ సి సహాయంతో శరీరం కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. విటమిన్ సి వల్ల మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు ఎంతగానో మేలు జరుగుతుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

ఎరుపు రంగు ముల్లంగిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ ముల్లంగిలో అధికంగా ఉండే నీటి శాతం వల్ల శరీరంలో ఉన్న వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. ముఖ్యంగా జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. ఈ ముల్లంగిలో అధికంగా ఉండే నీటి వల్ల దీన్ని తింటే శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. మెటబాలిజం మెరుగు పడుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఎరుపు రంగు ముల్లంగి కిడ్నీలు, లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఆయా అవయవాలు డిటాక్స్ అవుతాయి. వాటిల్లో ఉండే టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. దీంతో లివర్, కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. మూత్రం ధారాళంగా, సాఫీగా జారీ అవుతుంది. మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు, మూత్ర సంబంధిత సమస్యలు తగ్గుతాయి.



**బరువు తగ్గేందుకు..**

ఎరుపు రంగు ముల్లంగిలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే ప్రణాళికలో ఉన్నవారు ఎరుపు రంగు ముల్లంగిని రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ ముల్లంగిలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని నియంత్రిస్తుంది. శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇలా ఎరుపు రంగు ముల్లంగిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. దీన్ని నేరుగా లేదా ఉడకబెట్టి ఎలా తిన్నా సరే లాభాలు కలుగుతాయి.

# చంద్రబాబుపై సజ్జల సెటైర్లు.. మీరా మా గురించి మాట్లాడేదంటూ మండిపడ్డ సోమిరెడ్డి




ఏపీ సీఎం చంద్రబాబుపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి వేసిన సెటైర్లపై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. ప్రతిపక్ష హెూదా అడుక్కుంటే రాదని.. ప్రజలు ఇవ్వాలని సూచించారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హెూదా కోసం ఎన్నిసార్లు అడుక్కుంటారని ప్రశ్నించారు. ఏపీ సీఎం చంద్రబాబుపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి వేసిన సెటైర్లపై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. ప్రతిపక్ష హెూదా అడుక్కుంటే రాదని.. ప్రజలు ఇవ్వాలని సూచించారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హెూదా కోసం ఎన్నిసార్లు అడుక్కుంటారని ప్రశ్నించారు.నియంత పోకడల నుంచి జగన్ మోహన్ రెడ్డి బయటకు రాలేకపోతున్నాడని సోమిరెడ్డి విమర్శించారు. గొడ్డలి పోటుతో చిన్నాన్నను లేపేసిన మీరా మా నాయకుడి గురించి మాట్లాడేదని మండిపడ్డారు. గతంలో సకల శాఖల మంత్రిగా వెలగబెట్టిన సజ్జల వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.నిన్న అన్నమయ్య జిల్లా రాజంపేటలో పర్యటించిన చంద్రబాబు.. ‘ సిద్ధం.. సిద్ధం.. అని ఎగిరిపడ్డారు కదా.. ఇప్పుడు అసెంబ్లీకి వచ్చి అభివృద్ధిపై చర్చించేందుకు సిద్ధమా? వివేకా హత్య కేసు, కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాపై చర్చకు సిద్ధమా ‘ అని వైసీపీ ఎమ్మెల్యేలకు సవాలు విసిరారు. దీనిపై స్పందించిన వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి.. నీ సవాలు ఏడ్చినట్లుగానే ఉందని ఎద్దేవా చేశారు. నీకు దమ్ము, ధైర్యం ఉంటే జగన్‌కు ప్రతిపక్ష హెూదా ఇవ్వమని ప్రతి సవాలు విసిరారు.అసలు వైసీపీకి ప్రతిపక్ష హెూదా ఇవ్వడానికి చంద్రబాబు ఎందుకు భయపడుతున్నారని సజ్జల ప్రశ్నించారు. ప్రతిపక్ష హెూదా ఇస్తే ప్రజల పక్షాన అసెంబ్లీలో గొంతు వినిపిస్తామని తెలిపారు. మీ మంద బలంతో మా గొంతు నొక్కాలని చూస్తున్నారు. అందుకే జగన్‌కు ప్రతిపక్ష హెూదా ఇవ్వడం లేదని చంద్రబాబుపై మండిపడ్డారు. ప్రతిపక్ష హెూదా ఇస్తే మీకు సమాధానం చెప్పడానికి జగన్ ఒక్కరు చాలు అని స్పష్టం చేశారు. జగన్ మీడియా సమావేశంలో మాట్లాడితేనే.. వాటికి సమాధానాలు చెప్పలేక బూతులు తిడుతున్నారని విమర్శించారు.దమ్ము ఉంటే అసెంబ్లీకి రా అని చంద్రబాబు ఇప్పుడు ఎందుకు అంటున్నారో అర్థం కావడం లేదని సజ్జల అన్నారు.చంద్రబాబు ప్రజల్లోకి వెళ్తే వెంటపడి కొడతారని హెచ్చరించారు. చంద్రబాబు మోసం చేశారని ప్రజలు భావిస్తున్నారని.. అందుకే ప్రజల దగ్గరకు వెళ్లేందుకు ఆయన భయపడుతున్నారని తెలిపారు. చంద్రబాబు, నారా లోకేశ్‌కు అభిమానులు ఉండరని.. కానీ జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఆయన్ను కలిసేందుకు వేలాదిమంది ప్రజలు వస్తున్నారని తెలిపారు. జగన్‌ను కలిసి తమ సమస్యలు చెప్పుకుంటున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు 30 ఏళ్ల సీఎం అంటే.. ఎన్టీఆర్‌ను ఎలా వెన్నుపోటు పొడిచారనేదే గుర్తుకొస్తుందని సజ్జల విమర్శించారు. చంద్రబాబు వెన్నుపోటుపై సంబురాలు చేసుకోవాలని సలహా ఇచ్చారు.

# ఐఏఎస్ శివశంకర్‌ను రిలీవ్ చేసిన తెలంగాణ ప్రభుత్వం



ఐఏఎస్ అధికారి లోతేటి శివశంకర్‌ను తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేసింది. కేంద్ర పరిపాలన శాఖ ఉత్తర్వుల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. ఐఏఎస్ అధికారి లోతేటి శివశంకర్‌ను తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేసింది. కేంద్ర పరిపాలన శాఖ ఉత్తర్వుల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది.లోతేటి శివశంకర్ 2013 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఆయన సొంతూరు విజయనగరం జిల్లాలోని ధర్మవరం. ఆయన హైదరాబాద్ ( రంగారెడ్డి జిల్లా పరిధి) మామగారి ఇంట్లో ఉండి సివిల్ సర్వీసెస్ చదివేవారు. యూపీఎస్సీ దరఖాస్తులో తన శాశ్వత చిరునామాగా దాన్నే పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో కేడర్‌ను నిర్ణయించేటప్పుడు చిరునామా ఆధారంగా ఆయన్ను తెలంగాణకు కేటాయించారు. దీనిపై ఆయన అప్పట్లో క్యాట్‌ను ఆశ్రయించారు.ఐఏఎస్‌కు ఎంపికైన తర్వాత యూపీఎస్సీకి, ముస్సోరిలోని లాల్‌బహదూర్ శాస్త్రి అకాడమీలో సమర్పించిన వివరాల్లో తాను విజయనగరం వాసిని అని, సొంత రాష్ట్రం ఏపీ అని స్పష్టంగా పేర్కొన్నానని క్యాట్‌కు శివశంకర్ తెలిపారు. దీన్ని ఖండేకర్ కమిటీ, డీవోపీటీలు దీన్ని పరిగణనలోకి తీసుకోలేదని చెప్పారు. శివశంకర్ పిటిషన్‌పై విచారణ జరిపిన క్యాట్..ఆయన్ను ఏపీకి కేటాయిస్తూ ఫిబ్రవరి 28న తీర్పునిచ్చింది. నాలుగు వారాల్లో అమలు చేయాలనిఆదేశించింది. అయినప్పటికీ డీఓపీటీ నుంచి స్పందన లేకపోవడంతో..మళ్లీ జూన్ 5వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే శివశంకర్ హైకోర్టును ఆశ్రయించగా.. ఏపీకి బదిలీ చేయాలని జూలై 3వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలుఇచ్చినప్పటికీ శివశంకర్‌నుఏపీకికేటాయించకపోవడంతో ఇప్పుడే నేరుగా కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. తక్షణమే శివశంకర్‌ను రిలీవ్ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్ర పరిపాలన శాఖ ఆదేశించింది. శివశంకర్‌ను ఏపీకి కేటాయించాలన్న హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకుంది.

# అప్పుడు డబ్బు పంపిస్తే తీసుకున్నారు.. ఇప్పుడు వీల్‌చైర్‌లో పడ్డాడని ఇంట్లో నుంచి గెంటేశారు!



విధి వంచించిన ఓ యువకుడిని సొంతవాళ్లే మోసం చేశారు. అంతా బాగున్నప్పుడు విదేశాలకు వెళ్లి లక్షలు సంపాదించి పంపిస్తే.. వీల్‌చైర్‌లో పడితే ట్రీట్‌మెంట్ కోసం డబ్బులు కట్టాల్సి వస్తుందని కనీసం ఇంట్లోకి కూడా రానివ్వలేదవిధి వంచించిన ఓ యువకుడిని సొంతవాళ్లే మోసం చేశారు. అంతా బాగున్నప్పుడు విదేశాలకు వెళ్లి లక్షలు సంపాదించి పంపిస్తే.. వీల్‌చైర్‌లో పడితే ట్రీట్‌మెంట్ కోసం డబ్బులు కట్టాల్సి వస్తుందని కనీసం ఇంట్లోకి కూడా రానివ్వలేదు. కన్నతండ్రితో కలిసి తోడబుట్టిన అన్నదమ్ముళ్లే బయటకు గెంటేశారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరుకు చెందిన తాడిశెట్టి నాగేశ్వరరావుకు ముగ్గురు కుమారులు. వారిలో రెండో కుమారుడు నాగ త్రినాథ్ ఉపాధి కోసం 2018లో సింగపూర్ వెళ్లాడు. అక్కడే ఓ కంపెనీలో పనిచేస్తూ.. ప్రతి నెల రూ.60 వేలను తన తండ్రి, తమ్ముడి బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేసేవాడు. 2024 జూలైలో స్వగ్రామానికి వచ్చేశారు. ఆ సమయంలో తమ్ముడి పెళ్లి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. దీనిపై తండ్రితో అతనికి చిన్న గొడవ జరిగింది. ముందుగా తనకే పెళ్లి చేయాలని నాగత్రినాథ్ డిమాండ్ చేశాడు. ఈ క్రమంలో నాగత్రినాథ్‌కు సింగపూర్‌లో మళ్లీ ఉద్యోగావకాశం ఇచ్చింది.మళ్లీ ఉద్యోగం రావడంతో సింగపూర్‌కు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటుండగా నాగత్రినాథ్ ప్రమాదానికి గురయ్యాడు. 2024 డిసెంబర్ 31వ తేదీన బైక్ నుంచి జారిపడటంతో నడుముకు గాయమై రెండు కాళ్లు చచ్చుబడిపోయాయి. దీంతో వైజాగ్‌లోని ఓ హాస్పిటల్‌లో ఫిజియోథెరపీ వైద్యం చేయించుకుంటున్నాడు. దీనికోసం రూ.6లక్షల వరకు ఖర్చయ్యింది. ఇందులో తన దగ్గర ఉన్న రూ.4 లక్షలను ట్రీట్‌మెంట్‌కు చెల్లించాడు. మిగిలిన రెండు లక్షలను చెల్లిస్తేనే వైద్యం చేస్తామని హాస్పిటల్ నిర్వాహకులు చెప్పారు. దీంతో ఆ సొమ్ము కోసం సోమవారం ఉదయం వేల్పూరులోని ఇంటికి వచ్చాడు. ఈ విషయం తెలిసి నాగత్రినాథ్‌ను తండ్రి నాగేశ్వరరావు, అన్న నాగశ్రీను, తమ్ముడు నాగరాజు ఇంట్లోకి రానివ్వలేదు. దీంతో సాయంత్రం వరకు ఇంటి ఎదుటే రోడ్డుపైనే వీల్‌చైర్‌లోనే ఉండిపోయారు. ఈ ఘటనతో నిర్ఘాంతపోయిన శ్రీనాథ్ తన ఆవేదనను వెల్లగక్కాడు. సింగపూర్‌లో సంపాదించిన సొమ్మంతా మీ బ్యాంక్ అకౌంట్లలోనే జమ చేశా.. ఇప్పుడు నన్నే ఇంట్లోకి రానివ్వరా అంటూ కంట తడిపెట్టుకున్నాడు. ఇది చూసి స్థానికులు చెల్లించిపోయారు

# నీ చాలెంజ్ ఏడ్చినట్లే ఉంది.. ఏపీ సీఎం చంద్రబాబుపై సజ్జల వ్యంగ్యాస్త్రాలు



వైసీపీ ఎమ్మెల్యేలకు ఏపీ సీఎం చంద్రబాబు విసిరిన సవాలుపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కౌంటర్ ఇచ్చారు. నీ సవాలు ఏడ్చినట్లుగానే ఉందని ఎద్దేవా చేశారు. నీకు దమ్ము, ధైర్యం ఉంటే జగన్‌కు ప్రతిపక్ష హెూదా ఇవ్వమని ప్రతి సవాలు విసిరారు. వైసీపీ ఎమ్మెల్యేలకు ఏపీ సీఎం చంద్రబాబు విసిరిన సవాలుపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కౌంటర్ ఇచ్చారు. నిన్న అన్నమయ్య జిల్లా రాజంపేటలో పర్యటించిన చంద్రబాబు.. ‘ సిద్ధం.. సిద్ధం.. అని ఎగిరిపడ్డారు కదా.. ఇప్పుడు అసెంబ్లీకి వచ్చి అభివృద్ధిపై చర్చించేందుకు సిద్ధమా? వివేకా హత్య కేసు, కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాపై చర్చకు సిద్ధమా ‘ అని వైసీపీ ఎమ్మెల్యేలకు సవాలు విసిరారు. దీనిపై స్పందించిన సజ్జల.. నీ సవాలు ఏడ్చినట్లుగానే ఉందని ఎద్దేవా చేశారు. నీకు దమ్ము, ధైర్యం ఉంటే జగన్‌కు ప్రతిపక్ష హెూదా ఇవ్వమని ప్రతి సవాలు విసిరారు.అసలు వైసీపీకి ప్రతిపక్ష హెూదా ఇవ్వడానికి చంద్రబాబు ఎందుకు భయపడుతున్నారని సజ్జల ప్రశ్నించారు. ప్రతిపక్ష హెూదా ఇస్తే ప్రజల పక్షాన అసెంబ్లీలో గొంతు వినిపిస్తామని తెలిపారు. మీ మంద బలంతో మా గొంతు నొక్కాలని చూస్తున్నారు. అందుకే జగన్‌కు ప్రతిపక్ష హెూదా ఇవ్వడం లేదని చంద్రబాబుపై మండిపడ్డారు. ప్రతిపక్ష హెూదా ఇస్తే మీకు సమాధానం చెప్పడానికి జగన్ ఒక్కరు చాలు అని స్పష్టం చేశారు. జగన్ మీడియా సమావేశంలో మాట్లాడితేనే..వాటికి సమాధానాలు చెప్పలేక బూతులు తిడుతున్నారని విమర్శించారు.దమ్ము ఉంటే అసెంబ్లీకి రా అని చంద్రబాబు ఇప్పుడు ఎందుకు అంటున్నారో అర్థం కావడం లేదని సజ్జల అన్నారు.చంద్రబాబు ప్రజల్లోకి వెళ్తే వెంటపడికొడతారని హెచ్చరించారు. చంద్రబాబు మోసం చేశారని ప్రజలు భావిస్తున్నారని.. అందుకే ప్రజల దగ్గరకు వెళ్లేందుకు ఆయన భయపడుతున్నారని తెలిపారు. చంద్రబాబు, నారా లోకేశ్‌కు అభిమానులు ఉండరని.. కానీ జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఆయన్ను కలిసేందుకు వేలాదిమంది ప్రజలు వస్తున్నారని తెలిపారు. జగన్‌ను కలిసి తమ సమస్యలు చెప్పుకుంటున్నారని పేర్కొన్నారు.చంద్రబాబు 30 ఏళ్ల

# కాళేశ్వరం కోసమే రాష్ట్రంలోకి సీబీఐకి అనుమతి.. నిషేధం సడలించిన రాష్ట్ర ప్రభుత్వం




రాష్ట్రంలోకి సీబీఐ రాకుండా మూ డేండ్లు ఉన్న నిషేధాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ జేబు సంస్థగా మారిన సీబీఐని రాష్ట్రంలోకి రాకుండా కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకున్నది. రాష్ట్రంలోకి సీబీఐ రాకుండా మూ డేండ్లు ఉన్న నిషేధాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ జేబు సంస్థగా మారిన సీబీఐని రాష్ట్రంలోకి రాకుండా కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకున్నది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఇప్పటివరకు ఆ నిషేధాన్ని కొనసాగించింది. కానీ.. కేసీఆర్‌పై బురద చల్లాలనే ఏకైక లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆ ఉత్తర్వులను సవరిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కోసమంటూ రెడ్‌కార్పెట్ పరిచి మరీ కేంద్ర దర్యాప్తు సంస్థను ఆహ్వానించారు. కేవలం ఈ ఒక్క కేసు దర్యాప్తునకు మాత్రమే సీబీఐకి ద్వారాలు తెరిచారు. ఈ మేరకు రాష్ట్రంలోకి సీబీఐ ప్రవేశాన్ని నిషేధిస్తూ గతంలో జారీచేసిన జీవో 51ని సవరించి.. జీవో 104 ద్వారా సీబీఐకి సాధారణ అనుమతి ఇచ్చారు. ప్రాజెక్టుపై దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తున్నట్టు ఆదివారం అర్ధరాత్రి ప్రకటించిన ప్రభుత్వం తెల్లవారేసరికి శాసనసభ ప్రతిపాదనను సీబీఐ హెడ్ క్వార్టర్స్‌కు పంపింది. ఈ కేసును సీబీఐ దర్యాప్తునకు స్వీకరించడంపై రాజకీయవర్గాల్లో ఆసక్తికర విశ్లేషణలు వినిపిస్తున్నాయి.కక్ష సాధించేందుకేసీబీఐ, ఈడీ, ఈసీ వంటి దర్యాప్తు విషయంలో తన వైఖరిని మార్చుకున్నదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేవలం కేసీఆర్‌పై సీబీఐని ఉసిగొల్పి, ఆయనపై కక్ష సాధించేందుకే రేవంత్ సర్కారు ఈ ఒక్క కేసు కోసమే కేంద్ర సంస్థకు ద్వారాలు తెరిచిందని భావిస్తున్నారు

# శ్రీశైలం మల్లన్న ఆలయంలో ఘనంగా ఊయల సేవ.. పల్లకీ ఉత్సవం



లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీశైలం ఆలయంలో భ్రమరాంబ మల్లికార్జునవారల ఊయల సేవను ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం, పౌర్ణమి, మూలానక్షత్రం రోజున ఊయలసేవ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. శ్రీశైలం : లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీశైలం ఆలయంలో భ్రమరాంబ మల్లికార్జునవారల ఊయల సేవను ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం, పౌర్ణమి, మూలానక్షత్రం రోజున ఊయలసేవ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఉత్సవంలో తొలుత లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకులు సంకల్పాన్ని పఠించారు. కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ చేశారు. ఆ తర్వాత ఊయలలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార ఉత్సవమూర్తులను వేంచేపు చేసి.. శాస్త్రోక్తంగా షోడషోపచార పూజలు చేసి.. ఊయలసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు చేశారు.%అలాగే, మూలనక్షత్రం సందర్భంగా మంగళవారం రాత్రి స్వామి అమ్మవార్ల పల్లకీ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవాన్ని ప్రతి ఆదివారం, పౌర్ణమి, మూల నక్షత్రం రోజున సర్కారీ సేవగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. కార్యక్రమంలో భాగంగా తొలుత అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. అనంతరం మహాగణపతిపూజ.. ఆ తర్వాత స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు చేశారు

# కాణిపాకం వినాయకుడికి శ్రీశైలం మల్లన్న పట్టువస్త్రాలు..



కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం తరఫున వినాయకుడికి అధికారులు మంగళవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీశైలం : కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం తరఫున వినాయకుడికి అధికారులు మంగళవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆగస్టు 27 నుంచి కాణిపాకంలో బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ క్రమంలో శ్రీశైలం ఆలయ ఈవో ఎం శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు, పలువురు అధికారులు ఆలయానికి చేరుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకుముందు కాణిపాకం దేవస్థాన ఈవో కే పెంచల కిశోర్, అర్చకులు, వేదపండితులు సాదరంగా మల్లన్న ఆలయ అధికారులను ఆహ్వానించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా మేళతాళాలతో స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించి, స్వామివారికి పూజలు చేశారు. ఆ తర్వాత ఈ దేవస్థానం అధికారులను, అర్చకులను కాణిపాక ఆలయ అధికారులు సత్కరించారు. ఆలయ సంస్కృతి సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకొని ప్రతిసంవత్సరం వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాల సమయంలో శ్రీశైల దేవస్థానం తరపున ఈ పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు వివరించారు.

# నేను అలా జరిగి ఇలా కుర్చీలో కూర్చొనే వాళ్లున్నారు!



సీఎం కుర్చీపై రేవంత్‌రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికీ ఆయనకు ముఖ్యమంత్రి కుర్చీపై అపనమ్మకం పోలేదని స్పష్టమవుతున్నది. హైదరాబాద్, సెప్టెంబర్ 2 సీఎం కుర్చీపై రేవంత్‌రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికీ ఆయనకు ముఖ్యమంత్రి కుర్చీపై అపనమ్మకం పోలేదని స్పష్టమవుతున్నది. మంగళవారం హైదరాబాద్‌లో మాజీ ఎంపీ కేవీపీ రాంచందర్‌రావు నిర్వహించిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మెమోరియల్ అవార్డు కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. సేంద్రీయ వ్యవసాయంలో విశేష కృషి చేస్తున్న డాక్టర్ సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందజేశారు. పాలేకర్ సూచించిన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తాను ఇలా పక్కకు జరిగితే, అలా కుర్చీలో కూర్చొనే వాళ్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ‘మనం ఎవరినైనా మొదటివారం లోపలికి రానిస్తే.. రెండో వారంలో మనం కాసేపు ఇలా జరిగి అలా పక్కకు పోతే ఆ కుర్చీలో కూర్చొనేవాళ్లున్నారు. నేనే నడుపుతాలే అనే వాళ్లు ఉన్నారు. నేను అనుభవంతో ఇవన్నీ చెబుతున్నాను’ అంటూ వ్యాఖ్యానించారు. ఆ సమయంలో వేదికపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు ఉన్నారు. రేవంత్‌రెడ్డి తన సీఎం కుర్చీ గురించే ఈ వ్యాఖ్యలు చేసినట్టు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇప్పటికీ ఆయనకు కుర్చీపై అపనమ్మకం పోలేదని ఈ వ్యాఖ్యలతో స్పష్టమవుతున్నదని అభిప్రాయపడుతున్నారు.రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలుఎన్డీఎస్ఏ సూచించినా, సాగునీటి రంగ నిపుణులు పదేపదే చెప్తున్నా మేడిగడ్డ బరాజ్‌ను మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలనే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని తేలిపోయింది. రూ.వందల కోట్లలో పూర్తయ్యే మరమ్మతులను కాదని.. రూ.వేల కోట్లతో తుమ్మిడిహట్టి దగ్గర బరాజ్‌ను నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే వేదికపై స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ‘తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టును కడతాం. రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల, కొడంగల్, పరిగి, తాండూర్ ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తాం’ అని ప్రకటించారు.పాలేకర్ సూచన బాగున్నది: సీఎం రేవంత్ఎరువుల వినియోగం వల్ల ఏటా సుమారు రూ. 4 లక్షల కోట్లు విదేశాలకు వెళ్తున్నాయని, ప్రకృతి వ్యవసాయంతో దీనికి అడ్డుకట్ట వేయొచ్చన్న పాలేకర్ సూచన బాగున్నదని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అందుకే రాష్ట్రంలో ఎరువులు వినియోగాన్ని తగ్గించేలా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని చెప్పారు. ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, మంత్రి శ్రీధర్‌బాబుకు సూచించారు. మూడు నెలల్లోనే రాష్ట్రంలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేశామని, నిరుడు రైతులు పండించిన 2.85 కోట్ల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలుచేసి.. రూ.500 బోనస్ ఇచ్చిందని వ్యాఖ్యానించారు. ఇవి శుద్ధ అబద్ధాలని, రుణమాఫీ కాని రైతులు వేలల్లో ఉన్నారని ప్రజలు గుర్తు చేస్తున్నారు. బోనస్ ఇచ్చింది 23 లక్షల టన్నులకు మాత్రమే అని, ఆ బకాయిలు రూ. 1160 కోట్లు ఇప్పటివరకు రైతులకు చెల్లించలేదన్నారు

# పార్కిన్సన్స్ ప్రాణాంతకమా?




పార్కిన్సన్స్ వ్యాధి శరీర అవయవాల కదలికలకు సంబంధించిన రుగ్మతల విభాగంలోకి చేరుతుంది. శరీర భాగాలు అప్రయత్నంగా వణకడం (ట్రెమర్స్), పట్టేసినట్టు ఉండటం (స్టిఫ్‌నెస్), కదలికలు నెమ్మదించడం (స్లోనెస్), శరీరం పట్టుతప్పడం (ఇంబాలెన్స్) లాంటివి పార్కిన్సన్స్ ప్రధాన లక్షణాలు. అయితే ఇవి మాత్రమే కాకుండా ఈ వ్యాధిలో ఇతర లక్షణాలు కూడా కనిపిస్తాయి. వీటిని నాన్‌మోటార్ లక్షణాలుగా పేర్కొంటారు. జ్ఞాపకశక్తి సమస్యలు, మానసిక సమస్యలు, కుంగుబాటు, ఆందోళన, మతిభ్రమించడం (సైకోసిస్), నిద్ర సంబంధ సమస్యలు, మూత్ర సమస్యలు, మలబద్ధకం, వాసన లోపించడం, అతిగా చెమట పట్టడం, తిమ్మిర్లు (నంబ్‌నెస్), నొప్పి మొదలైనవి ఉంటాయి. సాధారణంగా 50 ఏండ్లు దాటిన వాళ్లకే పార్కిన్సన్స్ వస్తుంది. అయితే, యువకులు, కౌమార వయసువారికి కూడా ఇది రావొచ్చు. 30 ఏళ్ల లోపు వస్తే యంగెస్ట్ ఆన్‌సెట్ ఆఫ్ పార్కిన్సన్స్ డిసీజ్ అని, 20 లోపే వస్తే జువనైల్ పార్కిన్సన్స్ డిసీజ్ అని పిలుస్తారు. ఏ వయసు వారికైనా ఇది రావచ్చు. కాకపోతే యువతలో ఈ వ్యాధి తలెత్తడానికి జన్యుపరమైన కారణాలు ప్రధానంగా ఉంటాయి. చికిత్స ఉన్నప్పటికీ పార్కిన్సన్స్‌ను పూర్తిగా నయం చేయలేం. పైగా జీవిత కాలం పాటు చికిత్స అవసరమవుతుంది. ఈ వ్యాధికి ఇప్పుడు మందులు, ఇంజెక్షన్లు, సర్జరీ లాంటి వివిధ రకాలైన ప్రభావవంతమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇంకో విషయం%% పార్కిన్సన్స్ వ్యాధి ప్రాణాంతకం కాదు. అయితే శరీరాన్ని ఇది అచేతనం చేస్తుంది. రోజువారీ పనులు, జీవన నాణ్యత మీద పార్కిన్సన్స్ ప్రభావం చూపుతుంది. అయితే, పార్కిన్సన్స్ బాధితుల జీవిత కాలం మాత్రం సాధారణ మనుషుల్లానే ఉంటుంది.

# ఈ చిట్కాలు పాటిస్తే మహిళలు నొప్పుల నుంచి ఈజీగా తప్పించుకోవచ్చు



పురుషులతో పోలిస్తే.. మహిళల్లో నొప్పులు ఎక్కువగా కనిపిస్తుంటాయి. వెన్నునొప్పి, కీళ్లనొప్పులు, మైగ్రేన్, నెలసరి సమయంలో వచ్చే నొప్పులు వారిని విపరీతంగా వేధిస్తుంటాయి. ఒక సర్వే ప్రకారం.. ప్రతి వందమందిలో దాదాపు 45 మంది మహిళలు ఏదో ఒక దీర్ఘకాలిక నొప్పితో బాధపడుతుంటారట. అయితే, కొన్ని ఇంటి చిట్కాలు, స్వీయ సంరక్షణ చర్యల ద్వారా ఆయా నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### కీళ్ల నొప్పులు

జన్యుపరమైన సమస్యలు, హార్మోన్లలో హెచ్చుతగ్గులు, మానసిక ఒత్తిడి.. మహిళలను కీళ్లనొప్పుల బారిన పడేస్తాయి. శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువైనా, క్యాల్షియం, విటమిన్ డి తగ్గినా.. ఈ సమస్య తీవ్రం అవుతుంది. యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో వెల్లుల్లి అద్భుతంగా పనిచేస్తుంది. కీళ్లనొప్పులతో బాధపడేవారు ఉదయం ఖాళీ కడుపుతో మూడు నుంచి నాలుగు వెల్లుల్లి రెబ్బలు తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. పసుపులో ఉండే 'కర్కుమిన్' కూడా సహజసిద్ధమైన నొప్పి నివారిణి. గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక చెంచా పసుపు కలిపి తాగితే.. కీళ్ల నొప్పులు తగ్గుతాయి.


### మైగ్రేన్‌జీ

పురుషుల కన్నా.. మహిళలు తరచుగా తలనొప్పికి గురయ్యే అవకాశం మూడు రెట్లు ఎక్కువ. రుతుస్రావం, హార్మోన్లలో హెచ్చుతగ్గులు, జీవనశైలి, ఒత్తిడి ఇందుకు కారణం. 93% మంది ప్రజల్లో తలనొప్పికి కారణం.. ఒత్తిడేనని తేలింది. డ్రైఫ్రూట్స్ పెయిన్ కిల్లర్స్‌లా పనిచేస్తాయి. జీడిపప్పు, బాదం, పిస్తా లాంటివి తీసుకోవడం ద్వారా తల నొప్పిని తగ్గించుకోవచ్చు. మైగ్రేన్‌తో ఎక్కువగా ఇబ్బంది పడేవారు.. క్రమం తప్పకుండా పుదీనా తీసుకోవడం మంచిది. అల్లంలోనూ తలనొప్పిని తగ్గించే లక్షణాలు ఉంటాయి. డీహైడ్రేషన్ కూడా తీవ్రమైన తలనొప్పిని కలిగిస్తుంది. కాబట్టి, కీరదోస వంటివి ఆహారంలో చేర్చుకోవాలి.

### నెలసరి నొప్పులు

పీరియడ్ హెల్త్ స్టడీ ప్రకారం.. దేశంలోని 83% మంది మహిళలు నెలసరి నొప్పితో బాధపడుతున్నారట. వీరిలో 10శాతం మందిలో నొప్పి తీవ్రంగా ఉంటూ.. రోజువారీ పనులు కూడా చేసుకోలేక పోతున్నారట. ఇలాంటివారు నెలసరి సమయంలో దుంపకూరలతోపాటు అల్లం ఎక్కువగా తీసుకోవాలి. అల్లంలో ఉండే వైద్య గుణాలు, యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు.. కడుపులో కలిగే ఇబ్బందిని కంట్రోల్ చేస్తాయి. పెరుగు, ఎండుద్రాక్షలను కలిపి తీసుకోవడం ద్వారా నెలసరి నొప్పుల నుంచి బయటపడొచ్చు. సోంపు గింజల్ని నమిలినా, వాటిని నీటిలో మరిగించి తాగినా నెలసరి నొప్పులు తగ్గుతాయి.

# పుట్టుకతో థైరాయిడ్ సమస్య



మా పాపకు పుట్టిన రోజే జాండిస్ ఉంది. చికిత్స చేయించాం. మూడు వారాలు గడిచినా తగ్గలేదు. డాక్టర్ దగ్గరికి తీసుకెళ్తే కొన్ని పరీక్షలు చేశారు. థైరాయిడ్ సమస్య ఉందని నిర్ధారించారు. పాపకు జీవితాంతం థైరాయిడ్ మందు వాడాలని చెప్పారు. నెల వయసు బిడ్డకు థైరాయిడ్ సమస్య వస్తుందా? జీవితాంతం మందులు వాడితే సైడ్ ఎఫెక్ట్స్ ఏమైనా ఉంటాయా? మీరు చెప్పినదాన్ని బట్టి మీ బిడ్డకు పుట్టుకతోనే థైరాయిడ్ హార్మోన్‌లో లోపం ఉంది. దీనిని హైపోథైరాయిడిజం అంటారు. వెయ్యి మంది శిశువుల్లో ఒకరు ఈ సమస్య బారినపడుతుంటారు. థైరాయిడ్ సమస్యను తొందరగా గుర్తించిన వైద్యుడిని అభినందించాలి. కామెర్ల వ్యాధి రెండు, మూడు వారాలు గడిచినా తగ్గనప్పుడు.. అది పుట్టుకతో సాధారణంగా వచ్చిన కామెర్ల వ్యాధా? లేక వేరే ఇబ్బందులు ఏవైనా ఉన్నాయేమో తెలుసుకునేందుకు పరీక్షలు చేస్తారు. వాటిలో ముఖ్యమైంది థైరాయిడ్ పరీక్ష. హైపోథైరాయిడిజంతో బాధపడే పిల్లల్లో థైరాయిడ్ హార్మోన్ తక్కువగా ఉండటం వల్ల శారీరక, మానసిక ఎదుగుదల పూర్తిగా జరగదు. కాబట్టి భవిష్యత్‌లో మీ బిడ్డకు ఇబ్బందులు రావొచ్చు. కానీ, సకాలంలో వైద్యుడు ఆ సమస్యను గుర్తించడం, సరైన చికిత్స జరగడం వల్ల మీ బిడ్డకు శారీరక, మానసిక వైకల్యం కలగదు. ఈ సమస్య జీవితాంతం ఉంటుంది. కాబట్టి ఎప్పుడూ మందులు వాడుతూ ఉండాలి. శరీరంలో ఉండాల్సిన హార్మోన్ లేకపోవడం వల్ల దానిని మందుల రూపంలో అందిస్తున్నారు. కాబట్టి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు.

# మెగ్నీషియం.. మెగా ప్రయోజనం!



మారుతున్న జీవనశైలి.. మనిషిని మంచాన పడేస్తున్నది. అవసరమైన పోషకాలు లేక.. శరీరం రోగాల పుట్టగా మారుతున్నది. చీటికీమాటికీ ఇన్ఫెక్షన్ల బారిన పడుతున్నది. ముఖ్యంగా, 'మెగ్నీషియం' లోపంతో నవతరం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నది. రోజువారీ జీవితంలో కీలకపాత్ర పోషించే మెగ్నీషియం.. మనిషి శరీరంలో జరిగే సుమారు 300 రకాల రసాయనిక చర్యల్లో కీలకపాత్ర పోషిస్తుంది. అలాంటి మెగ్నీషియం లోపిస్తే.. తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ లెక్కల ప్రకారం.. ప్రతిరోజూ పురుషులకు 400 మి.గ్రా., మహిళలకు 300 మి.గ్రా. మెగ్నీషియం అవసరమవుతుంది. రోజువారీగా తీసుకునే ఆహారం ద్వారా ఇది శరీరానికి అందుతుంది. అయితే, శరీరానికి తగినంత మెగ్నీషియం అందకపోతే.. మనిషిలో అనేక లక్షణాలు కనిపిస్తాయి. వీటిని ముందుగానే గుర్తించి, వైద్యుణ్ని సంప్రదిస్తే మంచిది. శరీరంలో మెగ్నీషియం తగినంత పరిమాణంలో ఉంటేనే.. హృదయ స్పందనలు సక్రమంగా సాగుతాయి. లేకుంటే.. హార్ట్‌రేట్ రూటు మారుతుంది. గుండె దడగా అనిపిస్తుంది. ఊపిరి పీల్చుకోవడంలోనూ ఇబ్బంది కలుగుతుంది. వికారంగా అనిపించినా, ఆకలి లేకపోయినా.. మీ శరీరంలో మెగ్నీషియం లోపం ఉన్నట్టే! జీర్ణాశయం సజావుగా పనిచేయడంలోనూ మెగ్నీషియం పాత్ర ఉంటుంది. శరీరంలో మెగ్నీషియం తగ్గితే.. జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. శరీరంలో తగినంత మెగ్నీషియం లేకుంటే.. కంటి సమస్యలూ చుట్టుముడతాయి. కళ్ల మంట, కళ్ల నుంచి నీరుకారడం లాంటి సమస్యలు కనిపిస్తాయి. కండరాల ఆరోగ్యం, పనితీరులో మెగ్నీషియం కీలకంగా వ్యవహరిస్తుంది. ఇది శరీరంలో తగినంతగా లేకపోతే తీవ్రమైన కండరాల నొప్పి, తిమ్మిరి వేధిస్తాయి. మెగ్నీషియం లోపం.. మనిషికి నిద్రను దూరం చేస్తుంది. నిద్రలేమితోపాటు తలనొప్పి, చికాకు ఇబ్బంది పెడుతాయి. ఎముకలు, నరాలు ఆరోగ్యంగా ఉండాలన్నా, వాటి పనితీరు బాగుండాలన్నా.. కావాల్సినంత మెగ్నీషియం ఉండాల్సిందే! కాల్షియం కూడా చాలా అవసరం. ఈ ఖనిజాలలో అసమతుల్యత కండరాల తిమ్మిరి, కండరాల నొప్పికి కారణమవుతుంది. కాల్షియం, మెగ్నీషియం రెండిటినీ సమతుల్యంగా ఉంచుకోవడం చాలా అవసరం.

### ఆహారంతో అందిద్దాం..

మెగ్నీషియం లోపం ఉన్నవారు రోజువారీ ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. గుమ్మడి గింజలు, పాలకూర, బచ్చలికూర, అరటిపండ్లు, నల్ల జీలకర్ర, పల్లీలు, బ్రౌన్ రైస్, సాల్మన్ చేపల్లో మెగ్నీషియం ఎక్కువగా దొరుకుతుంది. జీడిపప్పు, బాదంపప్పు, అవకాడో, నట్స్, బ్రౌన్ రైస్, తృణధాన్యాలు, బీన్స్, పప్పు దినుసులు, పచ్చి బఠానీలు, శనగలు, పాలు, పెరుగు, సోయా ఉత్పత్తుల్లోనూ మెగ్నీషియం లభ్యమవుతుంది. బెర్రీలు, అంజీర్, బ్రకోలీ, క్యాబేజీ, మొలకలలోనూ మెగ్నీషియం పుష్కలంగా లభిస్తుంది. ఇక శరీరంలో మెగ్నీషియం తక్షణమే ఉత్పత్తి కావాలంటే.. ఒక కప్పు కాఫీ తాగడమో.. ఒక డార్క్ చాక్లెట్ తినడమో చేయాలి.

# జాయ సేనాపతి చారిత్రక కాల్పనిక నవల



జరిగిన కథ : కృష్ణమ్మ ఉప్పెనలో కొట్టుకొని పోయిన జాయపుడు, మువ్వ.. చచ్చిబతికి, కూసెనపూండి అగ్రహారం మాదిగవాడకు చేరుకున్నారు. మిత్రుడు పరాశరుడితోపాటు తమ్ముని కోసం పృథ్వీశ్వరుడు నియమించిన పల్లికేతు, విక్రమ.. జాయపుణ్ని వెతుక్కుంటూ వచ్చారు. తన యోగక్షేమాలతోపాటు తనను రక్షించినవారిని వదిలివెళ్లడం ఇష్టంగా లేదనీ, ఆరోగ్యం కుదుటపడ్డాక వస్తాననీ పల్లికేతు ద్వారా అన్న పృథ్వీశ్వరుడికి తెలియజేశాడు జాయపుడు. వాడవాసులకు తాను జగన్నాథుడని, అనుమకొండవాసిననీ చెప్పాడు. ఆరోగ్యం కుదుటపడే వరకూ అక్కడే ఉండి ఆ సమయాన్ని యక్షగానాలు, నాట్యరూపకాల రచనకు ఉపయోగించాలని అనుకున్నాడు జాయపుడు. పరాశరునితో తాళపత్రాలు, ఘంటాలు, సిరా పిడతలు తెప్పించుకున్నాడు. ఆ కూసెనపూండి గ్రామంతో తన కళాజీవితం పెనవేసుకుంటున్నదని.. ఇక్కడే తానొక మహాకళాక్షేత్రాన్ని నిర్మించబోతున్నానని జాయపుడు ఊహించలేదప్పుడు. పర్ణశాలకు కాస్త ఆవలగా గజ్జెలసవ్వడి! ఏదో నాట్యాభ్యాసం, నాట్యశిక్షణ లాంటిది జరుగుతున్నట్లు వినిపిస్తున్నది. కాస్త ఓపిక చేసుకుని మెల్లగా పర్ణశాల బయటికి వచ్చి, అటుగా పోతున్న వ్యక్తిని అడిగాడు జాయపుడు.

### "ఆ గజ్జెల శబ్దం ఏమిటి?" అని.

"ఇది బాగోతుల కూసెనపూండి గందా. ఆ బాగోతుల సిద్ధయ నాట్టెం నేర్పుతాడుగా.." చెబుతూ వెళ్లిపోయాడు. జాయపుడు మెల్లగా కుంటుకుంటూ ఆ గజ్జెలసవ్వడి వినవచ్చిన వైపుగా వెళ్లి.. అగ్రహారంలో నాట్యాభ్యాసం జరుగుతున్న గృహాన్ని గుర్తించాడు. గజ్జెలశబ్దం, నట్టువాంగం, ఓ పాట.. గాలితో కలగలిసి వీధులవెంట ప్రవహిస్తూ చిందులు వేస్తున్నది. చక్కగా అలికి ముగ్గులుపెట్టిన మట్టి అరుగుపై కూర్చుని నాట్యానికి కూర్చిన పాటను వింటూ నాట్య భంగిమలు ఊహిస్తున్నాడు. నాట్యగురువు శిష్యులకు కొన్ని కిటుకులు చెప్పడం వినిపిస్తున్నది. అనంతరం పిల్లలు గోలగోలగా అరుచుకుంటూ బయటికి పరుగులు పెట్టారు. తర్వాత బయటికి వచ్చాడు నాట్యగురువు సిద్ధయ. మీగడ వర్ణపు ధోవతిపై వెండివర్ణపు పట్టుకండువా వల్లెవాటుగా ధరించి, విశాలమైన నుదుట తిరునామం, నున్నగా దువ్వికట్టిన శిఖతో నాజూకు శరీరంతో నవనవలాడుతూ ముప్ఫైలలో ఉన్న యువకుడతను. జాయపుణ్ని చూసి. "అరెరే.. బయటే కూర్చున్నారు. తమరెవరో మహాపురుషుల్లాగా ఉన్నారు?" అన్నాడు ప్రశ్నార్థకంగా. జాయపుడు మాత్రం ఎక్కువమంది పిల్లలు బ్రాహ్మణ ఆహార్యంలో ఉండటం చూస్తున్నాడు. "పురుషుణ్నే కానీ మహాపురుషుణ్ని కాను.." అంటూ నవ్వాడు. "నా పేరు జగన్నాథుడు. అనుమకొండ నివాసిని. నంగెగడ్డలో బంధువులు ఉంటే చూసిపోవడానికి వచ్చి ఉప్పెన బారినపడి ఇక్కడ తేలాను!". "ఆ వ్యక్తి తమరేనా!? విన్నాను. అయితే అనుమకొండ వారన్నమాట. ఆగండాగండి ఆసనం తెస్తాను!". "వద్దొద్దు. ఇంతకన్నా ఉన్నతాసనం ఉంటుందా?" అంటూ బాసింపట్టును పద్మాసనంలోకి మార్చాడు జాయపుడు. "నాపేరు సిద్ధయ. ఊరివాళ్లు భాగోతుల సిద్ధయ అంటారు" చెబుతూ జాయపుని ముందు చతికిలబడ్డాడు. 'తిరునామం పెట్టుకున్నవాళ్లను 'భాగవతులు' అంటూండటం ద్వీపరాజ్యంలో మరీ ఎక్కువగా వినిపిస్తున్నదే!' అనుకున్నాడు జాయపుడు. "ఇదేమిటి.. మీ విద్యార్థులంతా బ్రాహ్మణులేనా.. ఇతరులకు నేర్పరా??!". "అందరూ నాపై చేసే విమర్శ అదే. ఇది పూర్తిగా బ్రాహ్మణ అగ్రహారం. ఇది పాతికగృహాల గ్రామంగా ఉన్నప్పుడే అప్పటి పాలకుడు రాజేంద్రచోళుడు 'కూసెనభట్టు' అనే ఉపాధ్యాయునికి దానం చేశారు. ఇక్కడి కులీనరైతులు పంట సాగుచేసి ధాన్యంవాటాను అగ్రహార వారసునికి ఇస్తారు కానీ, పిల్లలను చదువులకే పంపరు. ఇక నాట్యం అంటే మక్కెలు విరగ్గొడతారు. ఆసక్తిగల పిల్లలు కొందరున్నా.. వాళ్లూ నిత్యమూ తరగతులకు రారు. అందువల్ల చదువే ఏకైకవృత్తిగా గల బ్రాహ్మణ పిల్లలే ఎక్కువగా వస్తారు. అందువల్లనేమో కూసెనపూండిని అందరూ భాగోతుల కూసెనపూండి అంటున్నారు". మరో వాస్తవం చెప్పాడు భాగవత సిద్ధయ. "పంచముల పిల్లలకు కళలంటే ఆసక్తి ఉన్నా.. సామాజిక కట్టుబాట్లు ప్రధాన అడ్డంకి. అగ్రహార పెద్దలు కూడా దైవదత్తమైన కళను పంచములకు నేర్పడం అంతగా ఇష్టపడరు. ఎవరికైనా నాట్యం నేర్పడానికి నా గృహం ఎప్పుడూ తెరిచే ఉంటుంది. ఇన్ని సామాజిక కట్టుబాట్ల మధ్య తరగతికే రానివారికి నాట్యం నేర్పలేను కదా!?". అనుభవంతో ఆయన చెప్పినదాంట్లో వాస్తవం ఉంది. "ఓ రహస్యం.. మనసులో పెట్టుకోండి. నాట్యంపట్ల ఆసక్తి ఉన్న పంచముల పిల్లలకు జంధ్యంవేసి నాట్యం నేర్పుతుంటాను. ఇది చాలామంది గురువులు చేసేపనే! ఆసక్తి ఉన్నవాడికి చెప్పాలన్న దురద గురువులకు ఉండటం సహజం. ఇది తాతల కాలంనుంచి ఉన్న అనుభవమే. ఇప్పుడు గొప్ప నాట్యాచార్యులుగా గుర్తింపు పొందుతున్నవారిలో ఈ తరహా పంచములు కూడా ఉన్నారని మీకు తెలిసి ఉండొచ్చు!". ఆశ్చర్యపోయిన జాయపుడు సిద్ధయతో కలిసి భళ్లున నవ్వాడు అంగీకరిస్తున్నట్లు. అతనికి మువ్వ గుర్తొచ్చింది. ఈయన మువ్వను చూస్తే తప్పక నాట్యం నేర్పేవాడేమో.. కానీ ఆమెకు జంధ్యం వెయ్యడం ఎలా!?.. మళ్లీ నవ్వు తన్నుకురాగా లేచి నమస్కరించాడు. "సంతోషం మీ పరిచయం. రేపు మీ నాట్యాభ్యాసం చూడటానికి అనుజ్ఞ ఇవ్వండి". "అయ్యయ్యో.. రేపే మేము దక్షిణాదికి వెళ్లబోతున్నాం. దాదాపు రెండుమాసాల తర్వాత తిరిగి గ్రామం చేరతాం. అప్పుడు తమరు మా ప్రదర్శనను మీకు చూపే అవకాశం మాకు ఇవ్వండి.." అన్నాడు. "అలాగా!? నాకూ మరిన్ని పనులున్నాయి. లేకుంటే మీతోనే వచ్చేవాణ్ని!" అంటూ.. అతణ్ని సంతోషపుచ్చి వెనుతిరిగాడు. తర్వాత తర్వాత రాజబంధువు జగన్నాథునికి, గొప్ప నాట్యకారుడు, నాట్యగురువు సిద్ధయకు మధ్య అపూర్వ స్నేహం, అనుబంధం ఏర్పడ్డాయి. గుంపులుగా వివిధ సామాజికవర్గాలు వేరువేరు రాజ్యాలకు, మండలాలకు, నాడులకు తరలిపోవడం ఇప్పుడు సర్వసాధారణం. ముఖ్యంగా బ్రాహ్మణులు, పండితులు ఎక్కడ పాలకుల అనుగ్రహం ఉందని తెలుస్తుందో.. అక్కడికి వెళ్లిపోతుంటారు. పంచాణంవారిని అనేక రాజ్యాలవారు నెత్తిన పెట్టుకుంటారు. సేవావృత్తులైన చాకలి, మంగలివాళ్ల కోసం చాలాగ్రామాల రట్టలు బాజాభజంత్రీలతో ఆహ్వానాలు పలుకుతుంటారు. కరువు కాలంలో, అంటువ్యాధుల కాలంలో రైతులు, రైతుకూలీలు దూరరాజ్యాలకు వెళ్లడం కద్దు. రాజాశ్రయమే ముఖ్యమైన ప్రదర్శన కళాబృందాలు సంచారజాతుల్లా ఎప్పుడూ తిరుగుతూనే ఉంటారు. వెలనాడు సంపద్వంతమైన రాజ్యం కావడంతో రైతులు, కూలీలు, వృత్తులవారి కంటే కళాకారబృందాలే ఎక్కువగా వస్తూ పోతూ బాగా సంపాదిస్తుంటారని చెప్పుకొంటారు. రాజు తర్వాత సమాజం పూజించేది కవి పండితులను, నాట్యకారులను అని చెప్పుకొన్నా.. అది జనాభాలో పది శాతమే. తొంభైశాతం జనాభా కళలను ఆరాధిస్తారు కానీ, కళాకారులు కావడానికి వారికి సమయం లేదు. ముఖ్యంగా వాణిజ్యంతో, వ్యవసాయంతో సంపద్వంతమైన వెలనాడు లాంటి రాజ్యాలలో.

### "గొడ్లను మేపుకోవాలి. పొలంలో బోలెడు పని ఉంది!"..

"ఉప్పుడు కాదు. నాయన ఊరుకోడు.. తంతాడు!"..

ఈ సమాధానాలే.. ఎవ్వర్ని అడిగి చూసినా!

తెలతెలవారుతున్నది. వెచ్చని ఉషోదయ పవనాలు గోరింటాకు వర్ణపు భానుకిరణాలను తెచ్చి నిద్రిస్తున్న జాయపుని బుగ్గలకు గోరింటాకు పెడుతున్నాయి. దగ్గరగా ఓ గాత్రం.. తంబుర నాదంతో మేళవించి.. వీధివీధంతా ప్రతిధ్వనిస్తున్నది.

### శివా.. శివోహం! కేశవా.. నమోహం!!

శివ కేశవులకు భేదమా.. సుజ్ఞానవంతులకు వాదమా..
శివా.. శివోహం! కేశవా.. నమోహం!!
పులిచర్మము కట్టే లింగడు.. పట్టు వస్త్రాలు కట్టే రంగడు..
ప్రేమ బూడిద రాసే లింగడు..
పట్టె నామాలెట్టే రంగడు.. ? శివ ?
ఎద్దు నెక్కినవాడు లింగడు.. గ్రద్ద నెక్కినవాడు రంగడు..
పాము పాగా చుట్టే లింగడు.. పాముపైనే పవ్వళించె రంగడు..
? శివ ?
కైలాసగిరి పైన లింగడు.. వైకుంఠపురమందు రంగడు..
శివ కేశవులకు భేదమా.. సుజ్ఞానవంతులకు వాదమా..
శివా.. శివోహం!.. కేశవా.. నమోహం!!

చెళ్లున చరచినట్లయ్యింది. లేచి వేగంగా బయటికి వచ్చాడు. ఓ భిక్షుక గాయకుడు.. తలకు తలపాగా, చిరుగుల కంచుకం, భుజాన జోలె, ముఖాన నిలువు అడ్డబొట్లు, వెలుగుతున్న గరుడ కమ్మ (ఎత్తుదీపం) ఓ చేతిలో, మెడలో పెరికెతాడు కట్టిన ఇత్తడి పళ్లెరంపై కర్రతో శబ్దం చేస్తూ ఇల్లిల్లూ తిరుగుతూ.. భిక్షాటనతో దీవెనలు ఇస్తూ పాడుకుంటూ పోతున్నాడు. హరిహర తత్వగీతం!.. తెలుగు ప్రాంతాలలో వేగంగా విస్తరిస్తున్న మరో మతకోణం! తిక్కనామాత్యులు తదితరులు తీవ్రంగా ప్రచారం చేస్తున్నారని విన్నాడు. అరె.. ఈ అంశం తెలిసినా ఎలా తన మనసు నుంచి తప్పుకొన్నది!? అతని వెనకే వెళ్లి ఆ తత్వగీతం పూర్తిగా విన్నాడు. "ఆయన మాల దాసరిగాడు. భలే భలే పాటలు కడతాడు!".. జాయపుని ఆశ్చర్యం చూసి పొదుంపుల్ల నోట్లో పెట్టుకున్న పొరుడొకడు వివరణ ఇచ్చాడు. కాస్త ఆవలగా ఇలాగే ఏదో పాడుకుంటూ మరొక దాసరి.. దూరంగా మరొకడు. అక్కడెక్కడో మరో దాసరి గీతం! కాస్త పులకింత కలిగింది జాయపునికి. "అతడు.. ఆ దాసరి ఎక్కడుంటాడు?" అడిగాడా పొదుంపుల్లను. "అటు పో.. గడ్డిపాడు దాటిపో! ఆడ పెద్ద రాయిసెట్టు ఉంటది. ఆడ గుడిసెలుంటయ్. అందరూ దాసరిగాళ్లే! ఇప్పుడంతా అడుక్కోడానికి పోతారు. పొద్దుగుంకే యాలకు వత్తారు!". రోజంతా అస్థిమితంగా గడిపి పొద్దుగుంకే వేళకు గడ్డిపాడు అవతలనున్న ఆ రావిచెట్టు వద్దకు వెళ్లాడు. ఉప్పెన సమయంలో నిలిచిన నీటిచలమ ఎండిపోగా.. తిరిగి తేలిన మెరక నేల అది. సంచారజాతుల చిన్నచిన్న తాత్కాలిక గుడిసెలు. ఆడవాళ్లూ, పిల్లలూ ఉన్నారు. మగవాళ్లు ఎవ్వరూ లేరు. గ్రామ భిక్షాటన నుంచి రాలేదనుకుంటా. రావిచెట్టు మొదట్లోనున్న దిమ్మెపై కూర్చున్నాడు. జాయపునిలాంటి ఆకర్షణీయ విగ్రహం అక్కడ కనిపించడం ఆ మహిళలకు అబ్బురంగా ఉంది. గుడిసెల్లోంచి తొంగి చూస్తున్నారు. అది అలవాటైన జాయపుడు తలవొంచుకుని కూనిరాగం తీస్తూ కూర్చున్నాడు. కాస్త అవతలగా మరో రావిచెట్టు. దాని మొదట్లో చిన్నగూడులా ఓ గుడి. అందులోంచి ఎవరో గ్రామదేవత అనుకుంటా.. దూరానికి కూడా పెద్దపెద్ద కళ్లు.. జాయపుణ్నే చూస్తున్నట్లు. రానురానూ చీకటి ముసురుకుంటున్నది. ఎవరో మహిళ దైవప్రార్థన చేయడం వినిపించింది. ఆశ్చర్యంగా అటు చూశాడు. ఆ గ్రామదేవత ముందు ఓ వృద్ధ మహిళ పాడుతున్నది.

### శివశక్తే నమస్తుభ్యం!!


కళాభ్యాం చూడాలంకృత శశికళాభ్యాం నిజతపః
ఫలాభ్యాం భక్తేషు ప్రకటిత ఫలాభ్యాం భవతుమే
శివాభ్యాం అస్తోక త్రిభువన శివాభ్యాం హృదిపున
ర్భవాభ్యాం ఆనంద స్ఫురదనుభవాభ్యాం నతిరియమ్ ?

చటుక్కున లేచి చూశాడు. ఆమె ఆ చిన్నగుడి ముందు చీపురుతో ఊడుస్తూ పాడుతున్నది. పూచికపుల్ల లాంటి వడలిన శరీరం. కానీ కంఠం మాత్రం ఖంగున మోగుతున్నది. ఉద్వేగంతో కూడిన శ్రావ్యత.. ఆ గొంతులో చిప్పిల్లుతున్నది. గుడిసెల్లోని స్త్రీలు బయటికి వచ్చి నిలబడ్డారు.. భక్తిగా చేతులు జోడించి. ఆమె సాయంకాలపు రంగపూజనం నిర్వహిస్తున్నది. చేతులు వెనక్కి కట్టుకుని వింటూ.. అటుగా నడవసాగాడు. ఊడ్చాక వెంట తెచ్చుకున్న కడవలోని నీళ్లతో కడిగింది. ముగ్గులేసింది. అన్ని సంస్కృత భక్తిగీతాలు. ప్రతిపదానికీ అర్థం తెలిసినట్లు.. మనోధర్మంతో తాదాత్మ్యతతో తడుముకోకుండా పాడుతున్నది. స నుంచి ని వరకు.. అంటే సంగీతం పూర్తిగా తెలిసినవారే.. సాని. ఆమె గుడిసాని కావచ్చు. పాడుతూనే చీర కొంగు నడుంవద్ద దోపి నాట్యానికి సిద్ధమై భంగిమ తీసుకుంది. అప్పుడెప్పుడో కాకతి ఉదయ భోగాలు నిర్వహిస్తుండగా చూశాడు. ఇప్పుడు.. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ సంధ్యా భోగం సమర్పిస్తుండగా చూస్తున్నాడు. చూపు ఆ చిన్నగుడిలోని దేవుడిపైకి పోయింది. చిత్రంగా ఆ దైవరూపం చుట్టూ ఏదో వెలుగు.. చిరుకంపన. పిచ్చెక్కిపోయింది జాయపునికి. నిస్సందేహంగా ఆ దేవుడు ఆమె సమర్పణకు స్పందిస్తున్నాడు. పులకిస్తున్నాడు.





## ‘మట్టి కుస్తీ’కి సీక్వెల్‌ను ప్రకటించిన విష్ణు విశాల్

తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం ‘గట్ట కుస్తీ’ (తెలుగులో మట్టి కుస్తీ) స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం 2022లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో మంచి విజయాన్ని అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాకి సీక్వెల్‌ను ప్రకటించారు మేకర్స్. కథానాయకుడు విష్ణు విశాల్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సినిమాకి ‘గట్ట కుస్తీ 2’ అని పేరు పెట్టారు. దీనికి సంబంధించిన ఒక అనౌన్స్‌మెంట్ వీడియోను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది. ‘గట్ట కుస్తీ’ సినిమాకు దర్శకత్వం వహించిన చెల్లా అయ్యావు ఈ సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహించబోతుండగా.. మొదటి భాగంలో నటించిన విష్ణు విశాల్, ఐశ్వర్య లక్ష్మీ ఈ సీక్వెల్‌లో కూడా ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. అలాగే, కరుణాస్, మునీష్కాంత్, కాళీ వెంకట్ వంటి నటులు కూడా ఇందులో కొనసాగనున్నారు. విష్ణు విశాల్ తన సొంత నిర్మాణ సంస్థ ‘విష్ణు విశాల్ స్టూడియోస్’తో పాటు ‘వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్’తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## ‘ఓజీ’ కొత్త గ్లింప్స్.. విలన్ పాత్ర పరిచయం

‘ఓజీ’ సినిమా నుంచి కొత్త గ్లింప్స్ రిలీజ్ చేశారు. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉదయం.. కారుపై ఓజీ కూర్చున్న ఓ కొత్త లుక్ రిలీజ్ చేశారు. ఇప్పుడు గ్లింప్స్ వీడియో విడుదల చేశారు. ఇందులో విలన్ పాత్రధారిని పరిచయం చేశారు. అతడి పాత్ర పేరు ఓమి. బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ ఈ రోల్ చేశాడు. సదరు పాత్రతో గ్లింప్స్ చివరలో హ్యాపీ బర్త్ డే ఓజీ అని చెప్పించారు. అంతా బాగానే ఉంది గానీ పవన్ పుట్టినరోజు సందర్భంగా అతడిని హైలైట్ చేసే గ్లింప్స్ లాంటిది పడితే అభిమానులు కాస్త ఖుషీ అయ్యేవారు. అలా కాకుండా హీరో కంటే విలన్ పాత్రకు ఎక్కువ ఎలివేషన్స్ ఇచ్చేలా గ్లింప్స్ రిలీజ్ చేయడం కాస్త విచిత్రంగా అనిపించింది. ఎప్పటిలానే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ బాగున్నాయి. పవన్ కల్యాణ్ హీరోగా నటించిన ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాని ఈ నెల 25న థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. సుజీత్ దర్శకుడు కాగా తమన్ సంగీతమందించాడు. డీవీవీ దానయ్య నిర్మాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ఈ సినిమాకు అభిమానుల్లో బజ్ గట్టిగానే ఉంది. పవన్ గత చిత్రం ‘హరిహర వీరమల్లు’ దారుణంగా ఫెయిల్ అవడంతో ఈ మూవీపై ఫ్యాన్స్ బోలెడు ఆశలు పెట్టుకున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి?



## సెకండ్ పార్ట్‌లో హీరో అతడే.. మెయిన్ విలన్ క్లూ

గత వీకెండ్‌లో మూడు నాలుగు తెలుగు సినిమాలు రిలీజైతే వాటిలో కొన్నింటికి పాజిటివ్ టాక్ వచ్చింది. కానీ జనాలు పెద్దగా ఇంట్రెస్ట్ చూపించట్లేదు. మరోవైపు మలయాళ డబ్బింగ్ మూవీ ‘కొత్త లోక’కి తెలుగులో ఓ మాదిరి రెస్పాన్స్ వచ్చింది. మెట్రో సిటీల్లో ఆదివారం వరకు మంచి ఆక్యుపెన్సీ చూపించింది. తొలి నుంచి ఇది సూపర్ హీరో తరహా యూనివర్స్ అని చెప్పిన టీమ్.. ఇప్పుడు మరిన్ని ఆసక్తికర విషయాల్ని రివీల్ చేసింది. మనం పురాణాల్లో విన్న యక్షిణి పాత్రని తీసుకుని, దానికి సూపర్ పవర్స్ జోడించి ‘కొత్త లోక’ సినిమాని తీశారు. కల్యాణి ప్రియదర్శన్ లీడ్ రోల్ చేసింది. బడ్జెట్ కూడా రూ.35-40 కోట్ల మధ్యనే అని టాక్. అయితే ఇంత తక్కువ బడ్జెట్ పెట్టి ఈ రేంజు ఔట్ పుట్ చూపించడంపై ప్రేక్షకులు ఆశ్చర్యపోతున్నారు. సినిమా పాజిటివ్ టాక్ రావడంతో పాటు రూ.60-70 కోట్ల వరకు కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. అంటే లాభాల్లోకి ఎంటరైనట్లే. తాజాగా ఈ చిత్రానికి వస్తున్న ఆదరణ గురించి మాట్లాడిన దర్శకుడు డొమినిక్ అరుణ్.. ఈ మూవీ ఫ్రాంచైజీలో మొత్తం ఐదు పార్ట్స్ ఉంటాయని చెప్పుకొచ్చాడు. అలానే ‘కొత్త లోక’ సినిమా ప్రారంభంలోనే మెయిన్ విలన్ ఎవరనేది హింట్ ఇచ్చామని పేర్కొన్నాడు. ఐదు భాగాలకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ అంతా షూటింగ్ మొదలవకముందే పూర్తి చేశామని క్లారిటీ ఇచ్చాడు. ఈ మూవీలో అతిథి పాత్రలో కనిపించి ఆకట్టుకున్న టొవినో థామస్.. రెండో పార్ట్‌లో లీడ్ రోల్ చేస్తాడనే రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే ‘కొత్త లోక’ తొలి పార్ట్ చివరలో దుల్కర్ సల్మాన్ కూడా కనిపించాడు. రాబోయే పార్ట్స్‌లో ఏదో ఒకదానిలో దుల్కర్ కూడా కచ్చితంగా ఉండటం గ్యారంటీ. ఇప్పటివరకు కమర్షియల్‌గా గుర్తింపు తెచ్చుకున్న కల్యాణి.. ఈ సినిమాతో మరింతగా క్రేజ్ సంపాదిస్తుండటం విశేషం.



## బెల్లంకొండ సినిమా వాయిదా.. కానీ

తెలుగులో ఒకప్పుడు వరుసగా సినిమాలు చేస్తూ.. అప్పుడప్పుడూ విజయాలు అందుకుంటూ కెరీర్‌ను బాగానే ముందుకు తీసుకెళ్లాడు బెల్లంకొండ శ్రీనివాస్. కానీ మధ్యలో ‘ఛత్రపతి’ బాలీవుడ్ రీమేక్‌లో నటించడం తన కెరీర్‌కు పెద్ద డ్యామేజీ అయింది. ఆ సినిమా హిందీలో సరిగా ఆడలేదు. పైగా తెలుగులో బాగా గ్యాప్ వచ్చింది. ఈ విరామం తర్వాత ‘భైరవం’ చిత్రంలో నటిస్తే అది నిరాశపరిచింది. ఐతే తన కొత్త చిత్రం ‘కిష్కింధపురి’ మీద బెల్లంకొండ శ్రీనివాస్ చాలా నమ్మకంగా ఉన్నాడు. కార్తికేయతో ‘చావు కబురు చల్లగా’ సినిమా తీసిన కౌశిక్ పెగల్లపాటి ఈ చిత్రాన్ని రూపొందించాడు. ఇది డివైన్ ఎలిమెంట్స్‌తో ముడిపడ్డ ఫాంటసీ హార్రర్ మూవీ. దీని టీజర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచింది. ‘రాక్షసుడు’ తర్వాత శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ కలిసి నటించిన చిత్రమిది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 12న ‘కిష్కింధపురి’ రిలీజ్ కావాలి. ఐతే అదే రోజు ‘మిరాయ్’ భారీ అంచనాల మధ్య రిలీజవుతుండడంతో దానికి పోటీగా వెళ్లకపోవడం మంచిదే అన్న సందేహాలు కలిగాయి. రిలీజ్ డేట్ మార్చక తప్పదని అనుకున్నారు. ఆ ప్రకారమే ‘కిష్కింధపురి’ వాయిదా పడింది. అలా అని వారం, రెండు వారాలేమీ పోస్ట్ పోన్ చేయలేదు. ఒక్క రోజు ఆలస్యంగా సెప్టెంబరు 13న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. 13న అన్నది హార్రర్ చిత్రాలకు సెంటిమెంటుగా కలిసొచ్చే డేట్. హార్రర్ చిత్రాల టైటిళ్లు కూడా ఈ నంబర్‌తో పెడుతుంటారు. ‘13 బి’ అందుకు ఉదాహరణ.

## సరికొత్త అందాలతో మెరిసిన ఖుషి కపూర్



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332